


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 30 జనవరి 2026 పేజీలు 12


### రూ. 6.58 కోట్లతో

# సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి శంకుస్థాపన**



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రూ. 6 కోట్ల 58 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం, రోడ్డు విభజన వంటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు.సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కూకట్‌పల్లి జంట సర్కిళ్లలో

# అక్రమ నిర్మాణాలు

**● టౌన్ ప్లానింగ్ అవినీతి రాజ్యమేలుతోందా ● నిబంధనల్ని తుంగలో తొక్కుతూ బహుళ అంతస్తుల భవనాలు ● అధికారుల మౌనమే పెద్ద ప్రశ్న ● ఏసీబీ దృష్టి పడితే వణుకు పుట్టే అక్రమాలు ● కూకట్‌పల్లి టౌన్ ప్లానింగ్‌పై విమర్శల వెల్లువ ● రెండువందల గజాల్లో ఐదు అంతస్థులు ● కూకట్‌పల్లిలో బిల్డర్లు--అధికారుల కుమ్మక్కు ఆరోపణలు సిండికేట్‌గా మారిన బిల్డర్‌లు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో టౌన్ ప్లానింగ్ నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి అక్రమ భవన నిర్మాణాలు అడ్డగోలుగా కొనసాగుతున్నాయన్న ఆరోపణలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. ఈ అక్రమాలకు అధికారుల కాసుల కక్కుర్తే ప్రధాన కారణమన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. కొందరు బిల్డర్లు--అధికారుల కుమ్మక్కుతో స్వార్థ ప్రయోజనాలు పెద్దఎత్తున నెరవేర్చుకుంటున్న పరిస్థితి నెలకొంది. నిబంధనల ప్రకారం అనుమతి లేని చోట్ల, కేవలం రెండు వందల చదరపు గజాల స్థలంలోనే ఐదు అంతస్థుల భవనాలు నిర్మిస్తున్నా, సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు చీమకుట్టినట్టుగా కూడా స్పందన లేదన్న ఆరోపణలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణాలు బహిరంగంగానే సాగుతున్నప్పటికీ,

మిగతా 2లో

# ఫీజుల కోసం ట్రస్ట్ బ్యాంక్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం అంతు చూస్తాం

**● ఫీజు బకాయిలు రూ.8 వేల కోట్లు వెంటనే చెల్లించాలి ● బీసీ గురుకులాల్లో 25% సీట్లు పెంచాలి ● 119 బీసీ గురుకులాలు, 100 బీసీ కాలేజీ హాస్టళ్లు మంజూరు చేయాలి ● ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ప్రదర్శన ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యార్థుల ఫీజుల కోసం ట్రస్ట్ బ్యాంకు ని ఏర్పాటు చేస్తే ప్రభుత్వం అంతు చూస్తామని బీసీ జేఏసీ చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. రూ .8 వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని, 100 బీసీ కాలేజీ హాస్టల్లో, 119 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ట్యాంక్బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద వందలాది మంది విద్యార్థులు, బీసీ నేతలతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థి నాయకుడు పల్ల గొర్ల మోడీ రాందేవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. 14 లక్షల మంది విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు బకాయిల స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని హెచ్చరించారు. ఫీజులు కట్టకపోవడంతో విద్యార్థులకు విదేశీ చదువులు, ఉద్యోగాలు అవకాశాలు రావడం లేదన్నారు. కాలేజీల హాల్ టికెట్లు కూడా ఇవ్వడం లేదని ఆగ్రహించారు. మరోవైపు కాలేజీ యాజమాన్యాలు కళాశాలల అద్దెలు, లెక్చరర్ల జీతాలు ఇవ్వలేని దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీరుగారుస్తుందని ఆగ్రహించారు. అనేక స్కీములకు లక్షల కోట్లు అప్పు తెస్తున్న ప్రభుత్వం లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పథకానికి రూ . 6వేల కోట్లు అప్పు తేలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న 20 రూపాయలు కూడా విడుదల చేయలేదని చెప్పారు. బడ్జెట్లో ఏటా రూ .5000 కోట్లు కేటాయిస్తున్న, ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఈ పథకం కింద ఇచ్చే వేలకోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. పక్కనే ఉన్న తెలుగు రాష్ట్రంలో రెండు

మిగతా 2లో

# కక్షసాధింపు రాజకీయాలేనా

## కేసీఆర్‌కు నోటీసులు... తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి : ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ సాధన కోసం "కేసీఆర్ సచ్చుడో--తెలంగాణ వచ్చుడో" అనే అచంచల సంకల్పంతో చావు నోట్లో తలబెట్టి ఉద్యమం నడిపిన నాయకుడు కేసీఆర్ అని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు పేర్కొన్నారు. సుదీర్ఘ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల పాలనలో దేశం తలెత్తి చూసే స్థాయికి తీసుకెళ్లిన ఘనత కేసీఆర్‌దేనని ఆయన గుర్తు చేశారు. సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి మౌలిక వసతుల పథకాలతో పాటు రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా సబ్బండ వర్గాలను ఆదరిస్తూ, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకున్న నాయకుడిగా కేసీఆర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ అంశాన్ని దేశవ్యాప్తంగా పలువురు నిపుణులు, సంస్థలు పలుమార్లు ప్రశంసించాయని తెలిపారు. అయితే, అడ్డగోలు హామీలతో, అమలుకు ఆస్కారం లేని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, పాలనలో ఏడాది గడవకముందే ప్రజల ఆశలను నీరుగార్చిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయని ఎర్రబెల్లి సతీష్ రావు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో స్పష్టమైన వైఫల్యం కనిపిస్తోందన్న అభిప్రాయం ప్రజల్లో బలపడుతోందన్నారు. ఈ నేపథ్యంలో తమ పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు, విచారణల పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడం రాజకీయ కక్షసాధింపేనని ఆయన ఆరోపించారు. ఇది నిజమైన విచారణా? లేక ప్రతిపక్షాన్ని లక్ష్యంగా చేసుకున్న రాజకీయ వ్యూహమా? అన్న ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నమవుతున్నాయని వ్యాఖ్యానించారు. రాజకీయ వర్గాల విశ్లేషణ ప్రకారం, ఇది న్యాయ ప్రక్రియ కంటే రాజకీయ దురుద్దేశమే ఎక్కువగా కనిపిస్తోందన్న అభిప్రాయం బలపడుతోందన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాల్సిన పాలకులు, గత పాలకులపై ఆరోపణలతో కాలం గడుపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ వ్యక్తి మాత్రమే కాదని, ఆయన ఒక ఉద్యమం, ఒక ఆత్మగౌరవ ప్రతీక అని పేర్కొన్నారు. నోటీసులు, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపివేయడం సాధ్యం కాదని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించే ప్రయత్నాలు జరిగితే ప్రజలే తగిన సమయంలో తగిన సమాధానం ఇస్తారని స్పష్టం చేశారు. ఈ పరిణామాలపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోందని, ప్రజల పక్షాన నిలబడి ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తామని ఎర్రబెల్లి సతీష్ రావు ప్రకటించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ గాలి పోచమ్మ జాతర వేడుకలు



గాజులరామారం మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దేవేందర్ నగర్‌లో ఉన్న గాలి పోచమ్మ బస్తీలో గల శ్రీ గాలి పోచమ్మ ఆలయ జాతర వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలి పోచమ్మ తల్లి ఆశీస్సులు, దీవెనలు, కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. తదుపరి ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీనివాస్ గౌడ్ ని శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు డాన్ శీను, నరసింహ, కాంగ్రెస్ నాయకులు మోతే శ్రీను, ప్రసాద్, జహంగీర్, తోసిపు, రజాక్, ఇతర డివిజన్ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపి



గాజులరామారం మేజర్ న్యూస్ : 125 గాజుల రామారం డివిజన్ నల్లగుట్ట శ్రీ భ్రమరాంభ మల్లికార్జున దేవస్థానం (చిన్న శ్రీశైలం)లో ఫిబ్రవరి 1న నల్లగుట్టలో నిర్వహించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ 25వ మహా పడిపూజ వాల్ పోస్టర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అంతకముందు శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి వారికి ఎమ్మెల్యే ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయం ఆవరణలో మౌలిక వసతుల కల్పనపై పలు సమస్యలను ఎమ్మెల్యేకి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కృపా కటాక్షాలు సంపూర్ణంగా భక్తులపై ఉండాలని, 25 సంవత్సరాల క్రితం కొంతమంది స్వాములతో గురుస్వామి, అలయ ధర్మకర్త దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఇక్కడ ప్రారంభమైన శివదీక్ష ఈ సంవత్సరం 108 స్వాముల దీక్షా తీసుకునేలా దేవాలయం అభివృద్ధి చెందిందని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం శివ స్వాములు, భక్తుల సౌకర్యార్థం నిర్మించనున్న వంటశాల, డైనింగ్ హాల్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు పెంటయ్య, యాది లాల్, సురేష్ రెడ్డి, లవీర్ రెడ్డబోయిన, క్రిష్ణా రెడ్డి, యాదమ్మ, రాజు, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోతే శ్రీకాంత్, సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కసూ రి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, తారా సింగ్, బో యిని మహేష్, ప్రభుదాస్, ప్రసాద్, శివా నాయక్, గౌస్, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## ఫీజుల కోసం ట్రస్ట్ బ్యాంక్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం అంతు చూస్తాం

**మొదటి పేజీ తరువాయి :** దఫాలుగా రూ .1500 కోట్లు అక్కడి ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం విద్యార్థుల జీవితంతో చలగాటమాడుతుందని ఆవేదన చెందారు. మరోవైపు ఫీజుల స్కీములు ఎత్తివేయడానికి ట్రస్టు బ్యాంకు పేరిట కొత్త నాటకానికి ప్రభుత్వం తెరలేపిందని అన్నారు. ఈ ప్రతిపాదనను తమ పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆర్థిక శాఖ కమిషన్ల శాఖగా మారి కాంట్రాక్టర్ల బిల్లులలో పది నుంచి పదిహేను శాతం కమీషన్లు తీసుకుంటుందని సూచించారు. బీసీ విద్యార్థులు చదువుతుంటే రేవంత్ ప్రభుత్వం ఓర్వలేకపోతుందని విమర్శించారు. నిత్యం బీసీల జపం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిడ్డలను మాత్రం మోసం చేస్తుందని అన్నారు. గురుకుల పాఠశాలలో సీట్లు లేక తెలుగు సంక్షేమ భవన్ చుట్టూ విద్యార్థులు, తల్లిదండ్రులు రోజుల తరబడి తిరుగుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ప్రతి క్లాసులో 20 సీట్లు అదనంగా పెంచాలని కోరారు. విద్యార్థుల సమస్యలను తీర్చకుంటే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ భరతం పడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేష్, బీసీ నేతలు అనంతయ్య, పగిళ్ల సతీష్, శివ కుమార్ యాదవ్, జోషి, నిమ్మల వీరన్న తదితరులు పాల్గొన్నారు

## చైన్ స్నాచింగ్ పెరిగిపోయాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం–నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్




సిటీ బ్యూరో,మేజర్ న్యూస్: బంగారం రేట్లు భారీగా పెరిగిపోవడంతో, చైన్ స్నాచింగ్‌లు వీపరీతంగా పెరిగిపోయావని, అంతర్‌రాష్ట్ర ముఠాలు హైదరాబాద్‌లో మకాం వేశాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవంఅని, దయచేసి సోషల్ మీడియాలో వచ్చే వార్తలను ఏమాత్రం ధృవీకరించవద్దని,భయపెట్టి పోస్టులను ఎవ్వరుకూడా ఫార్వర్డ్ చేయవద్దని,కేవలం భయపెట్టేందుకే సోషల్ మీడియాలో ఇలాంటి నకిలీ పోస్టులను పెడుతున్నారని,వాటిని ఏమాత్రం నమ్మవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భయాందోళనలు సృష్టించేలా అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, హైదరాబాద్ నగరం పూర్తిగా సురక్షితం,శాంతిభద్రతల పరిరక్షణలో తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని,ఏదైనా అనుమానం వస్తే డయల్ 100కు కాల్ చేయాలని, నిశ్చితంగా ఉండండి, మీ భద్రతే మా బాధ్యత,సోషల్ మీడియాలో వచ్చే ఫెక్ న్యూస్‌లపట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటిని ఏమాత్రం నమ్మవద్దని నగర పోలీస్ కమీషనర్ కోరారు.

# కూకట్‌పల్లి జంట సర్కిళ్లలో అక్రమ నిర్మాణాలు

**మొదటి పేజీ తరువాయి :** వాటిని అడ్డుకోవాల్సిన అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలోని పలు డివిజన్లలో టౌన్ ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా సుమారు 50కిపైగా చోట్ల బహుళ అంతస్థుల భవన నిర్మాణాలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు భారీ స్థాయిలో అక్రమ వసూళ్లకు పాల్పడి, అభ్యంతరం చెప్పకపోగా పరోక్షంగా ప్రోత్సాహం ఇస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. రామారావు నగర్, బాలాజీ నగర్, కూకట్‌పల్లి, కేపిహెచ్‌బీ, భగత్ సింగ్ నగర్, సర్దార్ పటేల్ నగర్, అడ్డగుట్ట సొసైటీ ప్రాంతాల్లో కొందరు బిల్డర్లు సిండికేట్‌గా మారి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, వీటిని కాపాడుకునేందుకు స్థానిక అధికారులతో పాటు ఉన్నతాధికారులకు కూడా భారీగా ముడుపులు అందజేస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్లు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాల్సి ఉన్నప్పటికీ, వాస్తవ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందని తెలుస్తోంది. కొంతమంది సిబ్బంది నివేదికలు ఇచ్చినా, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు భవన యజమానులు, బిల్డర్లతో లాలూచిపడి పెద్దఎత్తున మామూళ్లు వసూలు చేస్తూ అక్రమాలకు ఊతమిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో కేవలం సర్కిల్ స్థాయి అధికారులు మాత్రమే కాకుండా, శాఖలోని ఉన్నతాధికారులకూ వాటాలు చేరుతున్నాయన్న ప్రచారం ఉండటంతోనే ఎలాంటి అడ్డంకులు లేకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న అభిప్రాయం స్థానికుల్లో బలంగా వ్యక్తమవుతోంది. కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో కొనసాగుతున్న ఈ అక్రమ భవన నిర్మాణాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దృష్టిసారించి సమగ్ర విచారణలు, దాడులు నిర్వహిస్తే, బయటపడే అవినీతి అంశాలు ప్రభుత్వానికే కాదు, ప్రజలకూ విస్మయం కలిగించే స్థాయిలో ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మల్లన్న జాతరను ఏర్పాట్లను పరిశీలించిన నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి





దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ గ్రామంలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి కల్యాణం, శ్రీ శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి కల్యాణం (మల్లన్న జాతర) ఏర్పాట్లను భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు పద్మారెడ్డి, కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అనంతరం నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో మల్లన్న జాతరను ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. మల్లన్న జాతరకు భౌరంపేట్ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

జాతర కార్యక్రమాల వివరాలను తెలియజేస్తూ, 1వ తేదీ ఆదివారం సాయంత్రం స్వామివారిని గంగకు తీసుకువెళ్లడం, 2వ తేదీ సోమవారం ఉదయం అమ్మవారికి, స్వామివారికి అభిషేకాలు, మధ్యాహ్నం కల్యాణ మహోత్సవం, సాయంత్రం బోనాల కార్యక్రమం, 3వ తేదీ మంగళవారం నాగవెల్లి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మల్లన్న జాతరను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రపంచ సాంకేతిక విద్యను మహిళలు అందిపుచ్చుకోవాలి

**-ఉన్నత విద్యా మండలి చైర్మన్ డా. వి. బాలకిష్టారెడ్డి పిలుపు**

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'స్ట్రాటజీస్ అండ్ చాలెంజెస్ ఆఫ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఇన్ ఇండియా' అనే అంశంపై జరిగిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశం కళాశాల ప్రధానాచార్యులు డా. కె.ప్రభు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డా.వి. బాలకిష్టారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ.... తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. రెండు రోజులలో ఈ సెమినార్ లో భాగంగా మహిళా సాధికారత గురించి చర్చలు, పత్ర సమర్పణలు జరిగాయని, వీటి సారాంశం ప్రాక్టికల్ రూపంలోకి, ఆలోచనలలో మార్పు వచ్చినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. 'ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు' అన్నట్లు అమ్మాయిలకు పూర్తిస్థాయిగా చదువుకోవడానికి అవకాశం ఇచ్చినప్పుడు మహిళా సాధికార సాధ్యం అవుతుందనీ అన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ నాయుడు అశోక్ మాట్లాడుతూ.. మహిళ సాధికారతకు మొట్టమొదటిసారి కృషి చేసిన వాళ్లు మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలేలని, వీరిని సమాజం ఆదర్శంగా తీసుకున్నప్పుడు మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.

సదస్సు కన్వీనర్ డా. ఎస్. రమాదేవి మాట్లాడుతూ రికార్డు స్థాయిలో ఈ




సదస్సుకు 223 పత్రాలు వచ్చాయని, మహిళా సాధికారత గురించిన అన్ని అంశాలపై పత్ర సమర్పణలు జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా. వి.బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.... మహిళలు ఆర్థిక రంగంలో సాధికారతను సాధించాలని, నాణ్యమైన విద్యను అభ్యసించాలని అన్నారు. అలాగే మహిళలకు నైపుణ్య విద్యారంగాన్ని ప్రోత్సహించాలని, రాజకీయ రంగంలో మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించాలని అన్నారు. మహిళా హక్కులను గౌరవించాలని, ప్రపంచవ్యాప్తంగా వచ్చే సాంకేతికతను మహిళలకు అన్ని రంగాలలో అందించి, ప్రోత్సహించినప్పుడు మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. ఆర్. లావణ్య, పత్ర సమర్పకులు,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు

- సేవా సమితి సేవా కార్యక్రమాలను వివరించిన కపిల్‌కుమార్ అగర్వాల్
- సేవా కార్యక్రమాలను అభినందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిదులు గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పేదలు, వృద్ధాశ్రమాలు, అనాధాలయాలలో సేవా సమితి నిర్వహిస్తున్న అన్నదానాలు, అల్పాహారాల అందజేత, దుప్పట్లు పంపిణీ లాంటి కార్యక్రమాలను ఎమ్మెల్యేకు వివరించి రాబోయే కాలంలో తాము చేపట్టబోయే సేవా కార్యక్రమాలు వివరించారు. సమాజ హితం కోరుతు ఇలాంటి సేవా కార్యక్రమాలు హర్షణీయమని, సేవా కార్యక్రమాలకు తన మద్దుతు ఎప్పుడు ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించిన సేవా సమితి అద్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, ఈసి సభ్యులు సిద్దార్థ్ పాల్చం, సంజయ్ ధనావత్, సునీల్ దారాడే., పాకా సతీష్ లు మెమొంటో అందజేశారు.

## ఘనంగా టి.జి.వో హైదరాబాద్ జిల్లా 'డైరీ 2026' ఆవిష్కరణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (౨+ూ) హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ కార్యకలాపాలు మరింత ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. గురువారం నాడు టి.జి.వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ ప్రతినిధులు టి.జి.వో సిటీ యూనిట్ అధ్యక్షుడు గందూరి వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఎ. ఖాదర్ గార్లు గందూరి వెంకటేశ్వర్లు ని పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం టి.జి.వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ డైరీ - 2026ను ఆయనకు అందజేశారు.

అనంతరం గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారంలో సిటీ యూనిట్ జిల్లా బ్రాంచ్ సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా చర్చించారు.

డైరీని అత్యంత నాణ్యతతో, సమాచార నిధిలా రూపొందించినందుకు కృష్ణ యాదవ్, ఖాదర్ బృందాన్ని గందూరి వెంకటేశ్వర్లు అభినందించారు.

ఈ కార్యక్రమంలో సంఘం ఇతర ముఖ్య సభ్యులు ప్రతినిధులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పోరేటర్ కళ్లెం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆటో సాయినగర్ కాలనీ జరుగుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ వరద నీటి కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని, వర్షాకాలంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా లెవెల్స్‌ను సరిచూసుకుంటూ నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పనులు నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. భవిష్యత్తులో వరద నీరు రోడ్లపైకి రాకుండా శాస్త్రీయంగా కాలువ నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ కనకయ్య, ఎఇ మల్లికార్జున్, వర్క్ ఇన్స్‌పెక్టర్ సురేష్, కాలనీ సభ్యులు వేణుగోపాల్, సుదర్శన్, పార్వతి, లక్ష్మి, కవిత, చంద్రవతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమృతాలయ ఏకాదశి వార్షిక బ్రహ్మోత్సవాలు

జీడిమెట్ల మేజర్ న్యూస్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గణేష్ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఏకాదశి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన వెంకటేశ్వర స్వామి పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. స్వామివారి కృప కటాక్షాలు, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో అందరూ సంతోషంగా ఉండాలని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, దుర్గారావు, వెంకటేష్ యాదవ్, నరసింహారెడ్డి, లింగం యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
30 జనవరి 2026

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్ డివిజన్లో రూ.4.72 కోట్లతో అభివృద్ధి పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసిఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

మియాపూర్,మేజర్ న్యూస్ : ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ,,అరబిందో కాలనీ,ఎఫ్ సి ఐ, వీడియా కాలనీ,కృషి నగర్ కాలనీ,ఎం,ఏ నగర్ కాలనీ,ప్రశాంత్ నగర్ కాలనీ,నాగార్జున ఎనక్లేవ్,శ్రీ సాయి నగర్,మక్త మహబూబ్ పేట్, లలో రూ.4 కోట్ల 72 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం, పెద్దకుడి చెరువు రిటైనింగ్ వాల్ పనులకు గురువారం ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.సీసీ రోడ్లు, కుడి కుంట చెరువు రిటైనింగ్ వాల్ వంటి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టి, జాప్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 'మబ్బూ' జన్మదిన వేడుక





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సయ్యద్ ముబాషిరుద్దీన్ (మబ్బూ) జన్మదిన వేడుక ను గురువారం పార్టీ నాయకుల ఆనందోత్సా హాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఆయన పుట్టినరోజు వేడుకకు కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తుమ్మట్ల వెంకటేష్ యాదవ్, సీనియర్ నేత లు పిట్టల శ్రీనివాస్, ఎస్ ఆర్ ప్రసాద్, మల్కా జిగిరి డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ గౌడ్, రాము తదితరులు హజరై పూలబొకే, శాలు వాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన, వారందరి ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేశారు. అనంతరం మబ్బూ మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అడుగు జాడల్లో నడుస్తూ, మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి తన శాయశక్తు లా కృషి చేస్తానన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా తనను కలిసి శు భాకాంక్షలు అందజేసిన ప్రతి ఒక్కరికి 'మబ్బూ' కృతజ్ఞతలు తెలియజేశారు.

## అబాకస్ పోటీల్లో శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ విద్యార్థుల ప్రభంజనం

### పలు విభాగాల్లో బహుమతులు కైవసం చేసుకున్న చిన్నారులు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: వి ఫోకస్ ఎడ్యుటెక్ సొల్యూషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్లోని హరిహరా కళాభవన్ వేదికగా జనవరి 29న జరిగిన అబాకస్ / స్పీడ్ మాథ్ కాంపిటీషన్ 2026 లో జూబ్లీహిల్స్ పరిధిలోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ గణిత నైపుణ్యాలతో పలు విభాగాల్లో బహుమతులు సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారు. విజేతల వివరాలు: విద్యార్థులు తమ తరగతుల వారీగా సాధించిన విజయాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: మొదటి బహుమతి: టీ. గగన్ (3వ తరగతి), ఆర్. చశ్విత (2వ తరగతి). రెండవ బహుమతి: ఎస్. గీత హర్షిణి (2వ తరగతి), నితిన్ (3వ తరగతి), హర్షవర్ధన్ (4వ తరగతి). మూడవ బహుమతి: తనిష్క్ (1వ తరగతి), తన్విన్ (2వ తరగతి), గుణిత (3వ తరగతి), వన్షిక (4వ తరగతి). యాజమాన్యం అభినందనలు: చిన్నారులు సాధించిన ఈ అద్భుత విజయానికి గాను పాఠశాల చైర్పర్సన్ శిరీష శంకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష మీనాక్షి హర్షం వ్యక్తం చేశారు. ఆధునిక కాలంలో అబాకస్ వంటి శిక్షణ విద్యార్థుల్లో




ఏకాగ్రతను, వేగంగా గణిత సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచుతుందని వారు పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులను ప్రశంసించారు.

### సారలమ్మ దయతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ జీవించాలి : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ గురువారం మేడారం సమ్మక్క--సారలమ్మలను సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెలను తాకి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిలువెత్తు బెల్లాన్ని అమ్మవారికి సమర్పించారు. సమ్మక్క--సారలమ్మ దయతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు ఈ సందర్భంగా బండి రమేష్ తెలిపారు.

## గచ్చిబౌలి ఫేస్-4లో కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి ఫేస్--4 తెలంగాణ స్టేట్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ. 15 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే (జఖా ఫండ్స్) ద్వారా నిర్మించిన కమ్యూనిటీ హాల్ను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గురువారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకు మరిన్ని నిధులు కేటాయిస్తానని తెలిపారు. భవనాన్ని త్వరితగతిన నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం ఆనందకరమైన పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ను కాలనీ సంక్షేమం, అభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశాలు, సభలు, చిన్న ఫంక్షన్లు, జన్మదిన వేడుకల నిర్వహణకు ఈ హాల్ ఉపయోగపడుతుందని తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ మరియు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, మరిన్ని నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు కమ్యూనిటీ హాల్ మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, ప్రెసిడెంట్ వెంకటయ్య, సెక్రటరీ వెంకటేశ్వర్రావు, ట్రెజరర్ రియాజ్, వైస్ ప్రెసిడెంట్ జానీ బాబా, జాయింట్ సెక్రటరీ సంపత్ రావు, జోర్జ్, పాస్టర్ రాజ్ కుమార్, సయ్యద్ నయీమ్, ఈసీ మెంబర్స్ గంగాధర్, సాయిలేష్, కల్పన ఠాకూర్, మధుసూదన్ రెడ్డి, పద్మారావు ఇస్మాయిల్, చాంద్ పాషా, రఘురామం స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రప్రసాద్కు పద్మశ్రీ అవార్డు రావడం హర్షణీయం

### ఎమ్మెల్యే మాధవ కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : తెలుగు చిత్ర పరిశ్రమకు విశిష్ట సేవలందించిన నట కిరీటి రాజేంద్రప్రసాద్ కి పద్మశ్రీ పురస్కారం వరించడం హర్షణీయమని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి ఆయన రాజేంద్రప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పాటు హాస్యంతో పాటు భావోద్వేగ పాత్రల ద్వారా ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న ఆయనకు లభించిన ఈ గౌరవం సముచితమని పేర్కొన్నారు.పద్మశ్రీ పురస్కారం ఆయన సినీ ప్రస్థానానికి, సేవలకు దేశం ఇచ్చిన గౌరవంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాలు బాబురావు, బీఆర్ఎస్ నాయకులు రాజేష్ రాయి సాయి, శ్రీనివాస్, భవాని తదితరులు పాల్గొని రాజేంద్రప్రసాద్ ను అభినందించారు.

## గీతంలో భారత సాహిత్య--సంస్కృతులపై జాతీయ స్థాయి చర్చాగోష్ఠి

### దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రముఖ ప్రొఫెసర్లు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'పరివర్తన దశ: భారతదేశంలో సాహిత్య సంస్కృతులు, సామాజిక--రాజకీయ ఉద్యమాలు' అనే అంశంపై రెండు రోజుల జాతీయ స్థాయి సింపోజియాన్ని గురువారం ప్రారంభించారు. భారతీయ సాహిత్యం, భావజాలం, సంస్కృతి, సామాజిక పరివర్తనలపై విమర్శనాత్మక చర్చలకు ఈ వేదిక కేంద్రంగా నిలిచింది.మొదటి రోజు 'వలసవాద భారతదేశంలో సాహిత్యం--సామాజిక ప్రతిఘటన' అంశంపై అమృత్సర్ గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ అమన్ దీప్ కౌర్, డాక్టర్ జగ్వీర్ సింగ్, గీతం అధ్యాపకుడు డాక్టర్ జోంధలే రాహుల్ హిరామన్ ఉపన్యసించారు. '1872 నాటి ఒక తెలుగు నవలలో కుల పునర్నిర్వచనం' అంశంపై హైదరాబాదు విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ అల్లాడి ఉమ, ప్రొఫెసర్ ఎం. శ్రీధర్ కీలకోపన్యా సాలు చేశారు. ఒక నవల ఒకే సమయంలో కల్పితంగా, చారిత్రకంగా ఎలా నిలవగలదో, కుల వ్యవస్థ చిత్రణలో దాని ఆధునికత ఎలా ప్రతిఫలించిందో వారు విశ్లేషించారు. 'వలసవాద స్థానిక సంస్కృతుల్లో లింగం, లైంగికత, నైతికత' అంశంపై సంబల్పూర్ గంగాధర్ మెహర్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ పి.



మురళీధర్ శర్మ, వెల్లూరు వీఐటీకి చెందిన డాక్టర్ మీను బి., గీతం ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ప్రసంగించారు. లింగం--సాహిత్యం--సాంస్కృతిక నైతికతల మధ్య సంబంధాలను వారు వివరించారు. రెండో రోజు భక్తి, అంతర్గతత్వం, ఆధునిక భారతదేశంలో నైతిక--రాజకీయ కర్తలు అనే అంశాలతో సింపోజియం కొనసాగనుంది. జేఎన్యూ ప్రొఫెసర్ ఉదయ కుమార్ కీలకోపన్యాసం చేయనున్నారు. ఈ సింపోజియం భారతీయ సాహిత్య సంస్కృతులు, సామాజిక--రాజకీయ ఉద్యమాల మధ్య ఉన్న అంతర్లీన సంబంధాలపై అంతర్-విభాగ సంభాషణకు శక్తివంతమైన వేదికగా నిలుస్తోంది.

# జీహెచ్ఎంసీ కమిషనర్ శాంక్షన్ చేసిన సీసీ రోడ్ల పనులు ప్రారంభం కాలేదు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసీ కమిషనర్ శాంక్షన్ చేసిన మౌలాలి డివిజన్ పరిధిలోని 9 సీసీ రోడ్ల పనులు వెంటనే మొదలు పెట్టాలని

**▸▸వెంటనే ఈ పనులు ప్రారంభిచండి సారూ...!**

**▸▸కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్**

కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. గురువారం ఆమె, మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచి త్ గంగ్వార్ ను కలిసి వినతిపత్రం సమర్పిం చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ చొరవ తో ఆయన సూచించిన ప్రకారం 9 సీసీ రోడ్ల ను, గ్రేటర్ కమిషనర్ శాంక్షన్ చేశారని తెలి పారు. ఇందులో జె బి ఆర్ స్కూల్, శివానంద నగర్, షఫీనగర్, హనుమాన్ టెంపుల్, పీబీ సూర్యనగర్ కాలనీ, సంతోషీమానగర్, డీ మార్ట్ ఆపోజిట్ రోడ్డు, ఎంజే కాలనీ, సుధా నగర్, రాక్ హిల్ కాలనీ చర్చ్ రోడ్లకు, జిహె చ్ఎంసి కమిషనర్ శాంక్షన్ ఇచ్చి 2 నెలలు కా వస్తున్నా ఇంకా ఈ పనులు మొదలు కాలేద న్నారు. వెంటనే నిధులు కేటాయించి ఈ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకో వాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు.

# బాబా కృప అందరిపై ఉండాలి

**▸▸ఆలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత**

**▸▸షిరిడి సాయి బాబా సందర్శన సందర్భంగా కౌలె జగన్నాథం**



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃషిరిడి సాయి బాబా కృప అందరిపై ఉండాలని, ఆలయాల సందర్శన ద్వారా మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌలె జగాన్నదం అన్నారు. షిరిడి సాయి బాబాను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్యం ఉరుకుల, పరుగుల జీవితంలో కొంత సమయాన్ని ఆలయాల సందర్శనకు కెటాయించి ఆ భగవంతుడుని దర్శించుకోవడం ద్వారా శారీరక, మానసిక ప్రశాంతతో పాటు భగవంతుడు ఆశీర్వాదం దక్కుతుందని ఈ సందర్భంగా జగన్నాదం సూచించారరు.

# బాలానగర్ మండలంలో సీఎం కప్ క్రీడలకు ఘన ప్రారంభం

**విద్యార్థులు, యువతలో క్రీడా ప్రతిభ వెలికితీయడమే లక్ష్యం**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, యువత క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు బాలానగర్ మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని ఎన్ఎస్ కేకే పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలను తహసీల్దార్ శ్రీనివాస్ రావు, స్థానిక ఎంఈఓ హరి చందర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడల ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువతను క్రీడల వైపు ఆకర్షించి వారి ప్రతిభను వెలికితీయడమేనని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రతిభావంతులను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని అన్నారు. ఈ సీఎం కప్ క్రీడల్లో వాలీబాల్, ఫుట్‌బాల్, యోగ, ఖోఖో, కబడ్డీ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. మండల స్థాయి నుంచి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి, జిల్లా




స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు పోటీలు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు తగిన అవార్డులు, ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ కేకే పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, డిప్యూటీ తహసీల్దార్, ఫిజికల్ డైరెక్టర్లు నాగరాజు, సుప్రియ, కాంప్లెక్స్ సీఆర్పీలు రాజు, గంగాధర్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లోక కల్యాణార్ధం మెళ్లూరి నవీన్‌శర్మ నిర్వహణలో మహారుద్ర సహిత సహస్ర చండీ మహా యాగం

**పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃలోక కల్యాణం కోసం, దేశ, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో జగన్మాత సేవలో మెళ్లూరి నవీన్ శర్మ నిర్వహణలో రాగన్నగూడలో మహారుద్ర సహిత సహస్రచండీ మహా యాగం జరిగింది. కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ బిజెపి కార్యదర్శి కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు వెంకట్రాంరెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురం డివిజన్ అభివృద్ధికి 9. 5 కోట్లు మంజూరు- కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ఘాట్,మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ లో వివిధ అభివృద్ధి పనులకు గాను 9.5 కోట్లు జిహెచ్ఎంసి నిధులు మంజూరైనట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. గురువారం జిహెచ్ఎంసి కార్యాలయంలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో విషయం తెలిపారు. ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయం బైరమల్ గూడా హస్తినాపురం డివిజన్లో వార్డ్ కార్యాలయాల నిర్మాణాలకు 6.5 కోట్లు వెంకటేశ్వర కాలనీ అగ్రికల్చర్ కాలనీ విశ్వేశ్వరయ్య కాలనీలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు 3 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.గత రెండు సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయలు హస్తినాపురం డివిజన్ కు మంజూరు చేయించి అభివృద్ధి చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కాలనీల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుంది అన్నారు.

.....

## వైభవోపేతంగా ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 131 కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్ నగర్ లోని అమృతాలయం నందు గత మూడు రోజులుగా ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు.

ఈ ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి బాపు, దుర్గారావు, మురళీ, నర్సింహారెడ్డి, భాస్కర్, నర్సింహా రావు, గణేష్ నగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు వనం శ్రీనివాస్, సీనియర్ నాయకులు యాదగిరి, సంతోష్, సాయి, రామకృష్ణ, మధుకర్ రెడ్డి, నార్లకంటి బాలయ్య, పప్పి రెడ్డి సురేందర్ రెడ్డి, రమణా రెడ్డి, భగవాన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజు ఎషబోయిన, కిరణ్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాల కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాలల అభివృద్ధి లక్ష్యంగా వారి సంక్షేమం కోసం మాల కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎం సి డబ్ల్యూ ఏ) ఏర్పాటు చేశారు. అసోసియేషన్ కి చెందిన లోగోను బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో గురువారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఇతర మాలనేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కమిటీని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా విజయ్ కుమార్ ను నియమిస్తూ చెన్నయ్య ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల విద్య, వైద్య, ఆర్థిక రంగాలలో అండగా నిలిచేందుకు ఈ సంస్థ పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు రంజిత్, రమేష్, అంజలి, విజయ్, ఆనందరావు ,నరసింహ, కుమారస్వామి, రాము, హరీష్, బాలకృష్ణ ,మహేష్, లలిత తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు మెగా శిక్షణ శిబిరం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎం.ఎన్.ఆర్ మెడికల్ కాలేజీలో రామకృష్ణ సేవాసమితి (ఆర్య జనని ట్రస్ట్), మండవ ఫౌండేషన్, రీజియన్--8 వాసవి క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం 300 మంది గర్భిణీ స్త్రీలకు మెగా శిక్షణ శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరంలో నిపుణులైన అధ్యాపకులు గర్భిణీ స్త్రీలకు ప్రెగ్నెన్సీ యోగ, ధ్యానం, సుశ్రావ్య గానం, గర్భావస్థ జీవనశైలి, దినచర్య, బిడ్డ సర్వతోముఖ వికాసానికి అవసరమైన అంశాలు, ఒత్తిడి తగ్గించుకునే విధానాలు, మంత్ర జపం, ప్రణాళికాబద్ధమైన ఆహార నియమాలు, పండంటి బిడ్డకు జన్మనివ్వడానికి పాటించవలసిన నియమాలను విపులంగా వివరించారు. అనంతరం వాసవి క్లబ్స్, హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో హాజరైన ప్రతి ఒక్కరికీ కమ్మని విందు భోజనం ఏర్పాటు చేశారు. అలాగే మండవ ఫౌండేషన్ వారు గర్భిణీ స్త్రీలకు అధిక ప్రోటీన్ కలిగిన ఆహార బాక్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య జనని ట్రస్ట్, మండవ ఫౌండేషన్, వాసవి క్లబ్స్ ప్రతినిధులు భానురి నర్సిములు, ఆత్మకూరు హరి శివ రామకృష్ణ, పొట్టి నాగేశ్వర రావు, కొనకళ్ల సుబ్రహ్మణ్యం, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మంగ లక్ష్మి, వాసవి క్లబ్ నవనిర్మాణ్ కపుల్స్ అధ్యక్షులు మంచికంటి అంజయ్య గుప్త తదితరులు పాల్గొన్నారు.



# దేశ ఆర్థిక అభివృద్ధిలో ముందుంటాం

**● ఫిబ్రవరి 1న ఏఐఏవిఐఎఫ్ రజతోత్సవ వేడుకలు ● ప్రారంభించునున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఏపి మంత్రి టి.జి.భరత్**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశ ఆర్థికాభివృద్ధికి రెండు దశాబ్దాలకు పైగా అఖిల భారత ఆర్య వైశ్య పారిశ్రామికవేత్తల ఫోరం (ఎ.ఐ.ఎ.వి.ఐ.ఎఫ్) ఎంతో కృషి చేస్తున్నదని, ప్రభుత్వ సహకారంతో రానున్న రోజుల్లో యువతకు పారిశ్రామిక రంగంలో మెళకువలు నేర్పించడంతో పాటు ఎంఎస్ఎంఈ లకు ప్రోత్సాహం అందిస్తామని ఎ.ఐ.ఎ.వి.ఐ.ఎఫ్ అధ్యక్షులు రాంబాబు పబ్బిశెట్టి తెలిపారు. ఎ.ఐ.ఎ.వి.ఐ.ఎఫ్ రజతోత్సవాలను 2026 ఫిబ్రవరి 1న హైదరాబాద్ నానక్ రామ్ గూడా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ 'ప్రధాన్ కన్వెన్షన్'లో ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు బషీర్ బాగ్ లోని దేశోద్ధారక భవన్ లో గురువారం జరిగిన ఎఐఎవిఐఎఫ్ ప్రి లాంచ్ మీడియా సమావేశంలో అధ్యక్షులు రాంబాబు పబ్బిశెట్టి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బత్తుల, సంయుక్త కార్యదర్శి కాశి విశ్వనాధం చింత, ట్రెజరర్ విజయ ప్రసాద్ గుంపల్లి, కన్వీనర్ మంచి రాజశేఖర్, మీడియా చైర్మన్ ఎర్రం బాలక్రిష్ణ తదితరులు కలిసి ఫోరం రజతోత్సవాల కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అఖిల భారత ఆర్య వైశ్య పారిశ్రామికవేత్తల ఫోరం 25 ఏండ్లు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నదని తెలిపారు. ఈ 25 ఏళ్లుగా యువ పారిశ్రామికవేత్తలకు పొత్సాహాన్ని అందిస్తున్నామని, వ్యాపార, వాణిజ్య రంగాలలో పారిశ్రామికవేత్తలకు అవసరమైన సూచనలు, సలహాలను అందిస్తూ వారి అభ్యున్నతికి తొడ్పడుతున్నామన్నారు. అలాగే రజతోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్, గౌరవ అతిథులుగా నిజామాబాద్ ఎంఎల్ఏ ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, ఎం.ఎల్.సి బొగ్గారపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు ఎంఎల్ఏ లు, ఎంపిలు, ఐఎఎస్ లు, ఐపిఎస్ లు, ఆర్యవైశ్య ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొంటారని నిర్వాహకులు వివరించారు. ఈ వేడుకల్లో పారిశ్రామిక రంగం పట్ల యువతలో ఆసక్తిని పెంపోందించేందుకు 50 సంబంధిత స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

## జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

**సంచిత్ గంగ్వార్ ఐఏఎస్, మల్కాజిగిరి జోనల్ కమిషనర్**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ శానిటేషన్ కార్మికులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ముందు జాగ్రత్తగా వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఉండాలని మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ సూచించారు. కర్కినోస్ ఇండియన్ క్యాన్సర్ సొసైటీ, ఒరాకిల్ సంస్థ, జీహెచ్ ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మల్కాజిగిరి, మౌలాలి, అల్వాల్ సర్కిళ్లకు సంబంధించిన పారిశుద్ధ్య కార్మికులకు 'ఉచిత సర్వైకల్ బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ స్క్రీనింగ్' శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ప్రారంభించిన అనంతరం ఆయ న మాట్లాడుతూ, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ వైద్య శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. ఈ పరీక్షలలో ఎవరికైనా ఏ పాజిటివ్ ఉన్నట్లు తేలితే, ఈ సంస్థ వైద్యులు, వ్యాధి నిరోధించడానికి పూర్తి స్థాయిలో నయం అయ్యేంత వరకు ఉచితంగా వైద్య సేవలు అందజేస్తారన్నారు. తమ విధుల నిర్వహణలో నిమగ్నమైన పారిశుధ్య కార్మికులు, తమ ఆరోగ్యం పట్ల కూడా అంతే జాగ్రత్తగా ఉండాలన్నా రు.కార్మికులు వారి ఆరోగ్య పరిరక్షణ కోసం కార్మికులు మద్యం, పొగాకు, సిగరెట్లు, గుట్కా, తంబాకు తదితర వ్యస నాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. పారి శుద్ధ్య కార్మికులు తమ విధుల నిర్వహణలో భాగంగా కాల నీలు, పరిసరాల పరిశుభ్రత నిమిత్తం అధిక సమయంలో అపరిశుభ్రమైన వాతావరణంలో విధులు నిర్వహించాల్సి వస్తుందని, తగు రక్షణ పరికరాలు ధరించడంతో పాటుగా ఆరోగ్య సమస్యలు రాకుండా తరుచూ హెల్త్ చెకప్ చేయిం చుకోవాలని సూచించారు. కార్మికులు ఎక్కువ శాతం పేదరికం నుండి వచ్చిన వారే కాబట్టి, వారి ఆరోగ్యంపై తగిన శ్రద్ధ చూపాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు అనారోగ్యం బారి న పడితే, వారి కుటుంబం ఆర్థికంగా వెనుకబడి పోతుందని, సంపూర్ణ ఆరోగ్యం కోసం వైద్య పరీక్షలకు భయపడ వద్దని, క్యాన్సర్ పరీక్షలకు మరింత ముందుకు రావాలని ఆయన సూచించారు. తరుచూ వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఉంటే బాగుంటుందని, వీటిలో వారికి ఏదైనా అనారోగ్య సమస్య ఉన్నట్లు తేలితే తొలి దశలోనే నివారణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో జీహెచ్ఎంసి వైద్యాధికారి పద్మజ మాట్లాడుతూ, జీహెచ్ఎం సి పరిది లోని కార్మికుల అందరికీ బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ స్క్రీనింగ్ పరీక్షలు దశల వారీగా నిర్వహించనున్నట్లు చెప్పా రు. ఫిబ్రవరి చివరి వారంలో కార్మికుల అందరికీ మరొక సారి స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కరికినోస్ హెల్త్ కేర్ వైద్య బృందంతో పాటు మల్కాజిగిరి సర్కిల్ వైద్యాధికారిణి డాక్టర్ కె.మంజుల, మౌలాలి డిప్యూటీ కమిషనర్ గోపాల్ రావు, శానిటరీ సూప ర్ వైజర్ చింత శ్రీని వాస్, పవర్ (గణ,వృద్ధ ) ఏఈ కిరణ్, శానిటరీ జవాన్ లు , ఎస్ఎఫ్ఏ లు భాస్కరరావు, గోవిందమ్మ, వెంకటేష్, గిరి , మల్కాజిగిరి, మౌలాలి సర్కిళ్లకు సంబంధించిన పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న సీఐ రాజు నాయక్‌ని సత్కరించిన నిరుద్యోగ జే ఏసీ నేతలు




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లో దాదాపు రెండు సంవత్సరాల నుంచి సేవలు అందించిన సీఐ రాజునాయక్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా నిరుద్యోగ జేఏసీ నేతలు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ నేతలు మాట్లాడుతూ తమతో రాజు నాయక్ స్నేహితుని వలే కలిసిపోయే వారిని, పోటీ పరీక్షల గురించి అవగాహన కల్పించే వారని , రాజు నాయక్ తో తమకు ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. రాజు నాయక్ ఎక్కడికెళ్లినా మంచి ఉన్నత స్థితిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ నిరుద్యోగ జేఏసీ నేతలతో మాట్లాడుతూ అందరూ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి మంచి స్థితిలో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నేతలు గడ్డసు కృష్ణ,నరేష్, లక్ష్మీకాంత్, రాజ్ కుమార్, కిషోర్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ముత్తూట్ ఎం జార్జ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ ప్రదానం


**100 మంది విద్యార్థులకు ప్రదానం**

**ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరు**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యార్థులు దేశ భవిష్యత్తుకు మూలమని, చదువుల్లో ఉన్నతంగా రాణించి దేశానికి, కుటుంబానికి మంచి పేరు తేవాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నగరంలోని హోటల్ ప్లాజాలో ముత్తూట్ ఎం జార్జ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చదువుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డ్స్ ప్రధాన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ( టీఇసిసిఐ) చైర్మన్ బెల్లం మాధవి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 8, 9 తరగతిల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వందమంది విద్యార్థులకు ముత్తూట్ ఫైనాన్స్ ఎక్సెన్స్ అవార్డ్స్ (2025 – 2026) ను ముఖ్యఅతిథి బండారు దత్తాత్రేయ తన చేతుల మీదుగా అందజేసి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, చదువుతో ఈ భూమండలం మీద సాధించనిది ఏమీ లేదని అన్నారు. చదువుకు పేదరికం అడ్డం కాదని, తెలివితేటలు ఉండాలే గాని ముత్తూట్ ఫైనాన్స్ వంటి సంస్థలు అండగా నిలిచేందుకు నిత్యం సిద్ధంగా ఉంటాయని తెలిపారు. వందమంది విద్యార్థులను అవార్డులతో సత్కరించి అండగా నిలవడం మంచి కార్యక్రమంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ జోనల్ మేనేజర్ బి సం పత్, ముత్తూట్ ఫైనాన్స్ సిఎస్ఆర్ మేనేజర్ లక్ష్మీనారాయణ యమగాని, ప్రాం తీయ మేనేజర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రీనివాస్, అనుప్, ఈ బిందు, టి ఇ సి సి ఐ మహేశ్వరం ప్రెసిడెంట్ కార్తీక్, ఇతర ప్రముఖులు, పరిశ్రమల నాయ కులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## డబ్లుపియల్ 2026లో కింగ్‌ఫిషర్‌తో అభిమానులకు కొత్త అనుభవం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా వీక్షకుల సంఖ్యలో రెండో స్థానంలో నిలిచిన టాటా ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్లుపియల్) నాలుగో సీజన్‌లో అభిమానుల భాగస్వామ్యానికి కొత్త ఊపిరి పోసింది. ఈ టోర్నమెంట్‌కు కింగ్‌ఫిషర్ ప్రీమియం ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ అధికారిక 'గుడ్ టైమ్స్ పార్ట్నర్'గా చేరి, క్రికెట్ అభిమానులకు మరింత ఉత్సాహభరిత అనుభవాలను అందిస్తోంది. డి ఎ న్ ఏ ఎంటర్టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి కింగ్‌ఫిషర్ స్టేడియం ప్రేక్షకుల కోసం ఆకట్టుకునే, హై ఎనర్జీ వినోద కార్యక్రమాలను రూపొందించింది. సంగీతం, వినూత్న అభిమానుల భాగస్వామ్య కార్యక్రమాలు, ప్రసార రంగంలో కొత్త ఆలోచనలతో మ్యాచ్‌డే అనుభూతిని మరింత రసవత్తరంగా మార్చింది. ఈ సీజన్‌లో కింగ్‌ఫిషర్ తన ప్రసిద్ధ సౌండింగ్ ఐడెంటిటీ 'ఓ లా లా లా లియో'ను కొత్త రూపంలో ఆవిష్కరిస్తూ రంగుల బ్రాండ్ చిత్రాన్ని విడుదల చేసింది. మహిళల క్రికెట్ ప్రధాన వేదికపైకి రావడాన్ని ప్రతిబింబించే ఈ ఉత్సాహభరిత దృశ్యాలు అభిమానుల ఆత్మవిశ్వాసాన్ని, ఉల్లాసాన్ని ప్రతిఫలించాయి. అదే విధంగా స్పైడీ కెమెరాను 'కింగ్‌ఫిషర్ బర్డ్ క్యామ్'గా పునర్నామకరణ చేసి, గగనతల వీక్షణ కోణంలో మ్యాచ్‌ను అద్భుతంగా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఆటలో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌కు 'కేయఫ్ బర్డ్ ట్రోఫీ'తో కింగ్‌ఫిషర్ ప్రత్యేక గౌరవం అందించింది. ఈ సందర్భంగా యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ విక్రమ్ బహల్ మాట్లాడుతూ, అభిమానులు ఆటతో నిజంగా అనుసంధానమయ్యే క్షణాలే గొప్ప క్రీడా అనుభవాలను సృష్టిస్తాయని, టాటా డబ్లుపియల్‌తో భాగస్వామ్యం ద్వారా స్టేడియం లోపల కూడా, తెరపై కూడా ప్రేక్షకులను ఆటకు మరింత దగ్గర చేసే ఉత్సాహభరిత అనుభవాలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

# గాంధీ పేరును తొలగించేందుకు బిజెపి కుట్ర : డాక్టర్ కోట నీలిమ




అమీర్ పేట,మేజర్ న్యూస్: ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు బిజెపి కుట్ర చేస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ ఆరోపించారు. ఆమె ఆధ్వర్యంలో ఎస్ఆర్ నగర్ డివిజనులో ఉపాధి హామీ పథకాన్ని కాపాడాలంటూ సంగ్రామ్ యాత్ర ర్యాలీని గురువారం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్, సచిన్ సావంత్ ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. ర్యాలీకి రవికిరణ్ దేవులపల్లి అధ్యక్షత వహించారు. బాపూనగర్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య ఆహ్వానితులుగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలన్నారు. జీ రాం జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వంద మందికి పైగా ఎంపీలు ఈ విషయమై కొట్లాడుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం గాంధీ వాదం పేరుతో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను అమలు చేస్తోందన్నారు. ఇందిరా గాంధీ హయాంలో పేదరిక నిర్మూలనకు తెచ్చిన చట్టాన్ని పెద్దలకు మేలు చేసేలా బిజెపి మార్చిందని దుయ్యబట్టారు. డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ గ్రామీణ పేదల చట్టబద్ధమైన పని హక్కును కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం హరించే ప్రయత్నం చేస్తోందన్నారు. సంస్కరణల పేరుతో పేదల పొట్ట కొట్టొద్దని బిజెపిని హెచ్చరించారు. డిమాండ్ ఆధారిత ఉపాధిని రద్దు చేసి, బడ్జెట్ పరిమితుల పేరుతో పేదల పనిహక్కుపై కత్తి పెడుతున్నారు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ బిల్లుతో కేంద్రం ఈ పథకం బాధ్యతల నుంచి వైదొలుగుతుందన్నారు. ఫలితంగా రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఏళ్లుగా మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన జీవన భద్రత దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తపరిచారు. పనిదినాలతో పాటు వేతనం కూడా పెంచాలని.. పేదల పనిహక్కుల పరిరక్షణలో రాజీ పడేదే లేదని స్పష్టం చేశారు. కోట్లాది మంది గ్రామీణ పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసు ఇవ్వడం గర్హనీయం : బీఆర్ఎస్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు 'సిట్' అధికారులు నోటీసు ఇవ్వడం గర్హనీయమని తెలంగాణ ఉద్యమకారులు మోనార్ భాగ్యా నంద్ రావు, తోట నాగేష్, బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య అన్నారు. ఇది ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపు చర్య అని వారు వ్యాఖ్యానిం చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలోనూ, స్థానిక సమస్యల పరిష్కారంలో ఘోరంగా విఫలమై న పాలకుల డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే సిట్ నోటీసులు జారీ అని తెలిపారు. తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రా న్ని సాధించి, పదేళ్ల తన సుపరిపాలనలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ పై దురు ద్దేశ్యంగా చేస్తున్న దుర్మార్గ ప్రచారంలో భాగ మే ఈ నోటీసులు అన్నారు. తెలంగాణ యావత్ ప్రజల గుండె చప్పుడు కేసీఆర్ ను టార్గెట్ చేసి, నిందారోపణలు చేస్తే రాష్ట్ర ప్రజలే తగిన సమయంలో తగిన రీతిలో సమాధానం చెబుతారని హెచ్చరించారు. నోటీసులు, విచారణల పేరుతో ఎన్ని కుట్ర లు చేసినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రశ్నిస్తూనే ఉంటా రని, తమ పోరాటం ఆగబోదని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు.

# సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి మసీద్‌బండ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తల్లితండ్రుల తరువాత గురువు స్థానం అత్యంత గొప్పదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులదేనని అన్నారు. ఐఏఎస్, లాయర్, రాజకీయ నాయకులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా ఎదగడానికి తొలి మెట్టు గురువే అని పేర్కొన్నారు. దూస ఉమాదేవి మేడం వంటి ఆదర్శ ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేసి పాఠశాలను విడిచిపెట్టడం విద్యార్థులకు తీరని లోటని తెలిపారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులందరూ తమ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ (టీంకు), ఇమ్రాన్, రిషి రాయ్, లావణ్ కుమార్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబాజా సే ఇండియా 2026 నిర్వహణకు ఒప్పందం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : యువ ఇంజనీర్లను ప్రోత్సహిస్తూ, అనుభవాధారిత ఇంజనీరింగ్ విద్యకు మరింత బలం చేకూర్చే దిశగా ఎంబాజా సే ఇండియా 2026 భౌతిక రౌండ్ నిర్వహిణ కోసం ఇరు సంస్థలు అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ ప్రతిష్టాత్మక పోటీని హైదరాబాద్ సమీపంలోని నర్సాపూర్ లో ఉన్న బివి రాజు ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్నారు. బాజా స్టూడెంట్ సిరీస్లో అత్యంత పూరాతనమైన, ప్రాముఖ్యత కలిగిన పోటీగా గుర్తింపు పొందిన ఎంబాజా, భారతదేశంలో విద్యార్థుల కోసం నిర్వహించబడే ఆఫ్-రోడ్ ఇంజనీరింగ్ పోటీలలో అగ్రస్థానంలో నిలుస్తోంది. పరిశ్రమ-విద్యా సంస్థల మధ్య బలమైన అనుసంధానాన్ని పెంపొందించి, పరిశ్రమకు సిద్ధమైన ఇజంనీర్లను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇరు సంస్థలు ముందుకు సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో బివిఆస్ఐటీ హైదరాబాద్ ప్రిన్సిపల్ డా. కె.వి.ఎన్. సునీత, బివిఆస్ఐటీ నర్సాపూర్ ప్రిన్సిపల్ డా.సంజయ్ దూబే, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, డైరెక్టర్ డా.పి.శ్రీనివాస్ రాజు, బాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బాలరాజ్ సుబ్రహ్మణ్యం, కన్వీనర్ ఆలీ సయ్యద్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007లో ప్రారంభమైన ఈ పోటీ నేడు దేశవ్యాప్తంగా విస్తరిం చి ప్రధాన ఇంజనీరిం ఈవెంట్గా ఎదిగిందన్నారు. భవిష్యత్ మొబిలిటీ సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థుల్లో సాంకేతిక, సమస్య పరిష్కారం, సహకరా నైపుణ్యాలను పెంపొందిం చడంలో బాజా సే ఇండియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. జాతీయ స్థాయి బాజా ఈవెంట్ నిర్వహించడం సంస్థకు గర్వకారణం అని తెలిపారు. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి.విష్ణురాజు నాయకత్వ ప్రేరనతో స్థిరమైన భవిష్యత్తుకు సిద్దమైన మొబిలిటీ పరిష్కారాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఎంబాజా సే ఇండియా 2026 ఫేజ్ భౌతిక రౌండ్ను ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనుండగా, అనంతరం హెచ్ఎర్ మీట్ను మార్చి 2,3వ తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.




## క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి
## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి మంజీరా డైమండ్ హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ లో నిర్వహించిన "మంజీర ప్రీమియర్ లీగ్" క్రీడా పోటీలను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించే ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని తెలిపారు. యువత క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవచ్చన్నారు. క్రీడలను ప్రోత్సహించే భాగంగా ఆయన రూ.50 వేల నగదు, రూ.50 వేల విలువైన క్రీడా సామగ్రి అందజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాల కు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కమ్యూనిటీ నాయకులు, సీనియర్ సిటిజన్స్, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడికి మాజీ మంత్రి పరామర్శ



అమీర్ పేట,మేజర్ న్యూస్: సనత్ నగర్ డివిజనుకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు నోమాన్ ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. బుధవారం జరిగిన షార్ట్ సర్క్యూట్ లో అతని నివాసంలోని సామాగ్రి ఖాళీపోయాయి. దీంతో కొంత ఆస్తి నష్టం వాటిల్లింది. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విద్యుత్, రెవెన్యూ అధికారులతో కలిసి నోమాన్ నివాసాన్ని గురువారం సందర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. షార్ట్ సర్క్యూట్ కు గల కారణాలపై విచారణ జరిపి కారణాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బాలానగర్ రెవెన్యూ ఇన్స్ పెక్టర్ మణి పంచనామా జరిపారు. ఎమ్మెల్యే వెంట అమీర్ పేట సర్కిల్ డీసీ సుజాత, బిఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, నాయకులు సురేశ్ గౌడ్, ఖలీల్, కరుణాకర్ రెడ్డి, జమీర్, బాలరాజ్, రహీం, మన్నన్, ఇబ్రహీం తదితరులున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిగని కలిసే విషయంపై రాష్ట్ర ఐ.టి. శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందజేసిన కొండూరు గంగాధర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగులు ఏదుర్కొంటున్న సవ ు స్యలు, సంఘంన ు తప్పుదారిపట్టిస్తున్న సమస్యల పరిష్కారంకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి గారితో కల్సి విన్నవించే అవకాశం కల్పించేందుకు తగిన చొరవ తీసుకుని తనకు తగిన న్యాయం చేయాలంటూ తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ గురువారం ప్రత్యేకంగా రాష్ట్ర ఐ.టి. శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబునుకల్సి వినతిపత్రం అందజేశారు. అందుకు రాష్ట్ర మంత్రి డి. శ్రీధర్‌బాబు స్పందించి,తప్పకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి గారిని కలిసేందుకు తగిన అవకాశం కల్పిస్తానంటూ తగిన హామీ ఇచ్చినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన ఎనిమిది మున్సిపల్ వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని, తమ పార్టీకి చెందిన కార్పొరేటర్లు కూడా అభివృద్ధి పనుల్లో పోటీ పడుతున్నారని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండి మున్సిపల్ డివిజన్ పరిధిలో గురువారం పద్మారావు గౌడ్ విస్తృతంగా పర్యటించారు. రూ.97లక్షల ఖర్చుతో వివిధ బస్తీలు, కాలనీల్లో సీసీరోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్‌ను సమస్యల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. కార్పొరేటర్ సామల హేమ, అధికారులు సువర్ణ లత, మాధవి, విద్యాసాగర్, వేణు, కుశల్, శ్రీకాంత్, యువ నేత రామేశ్వర్ గౌడ్, సమన్వయకర్త రాజా సుందర్, అధికారులు నాయకులు పాల్గొన్నారు. బ్యాంక్ కాలనీ, సీతారామ నగర్, మేడిబావి, రామాలయం, బీదలబస్తీ, తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పాదయాత్ర నిర్వహించారు.


# వీఎన్‌ఆర్ పార్క్‌ను కాపాడండి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్‌లో సర్వే నంబర్లు 142, 143, 144లో విస్తరించి ఉన్న సుమారు మూడు ఎకరాల విస్తీర్ణం, దాదాపు 200 కోట్ల విలువైన వీఎన్‌ఆర్ పార్క్‌ను కాపాడేందుకు తక్షణమే ఏడి సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. గురువారం పీఎన్‌ఆర్ కాలేజ్ ప్రభుత్వ భూమి, సీలింగ్ భూముల ఆక్రమణపై పూర్తిస్థాయిలో ఏడి సర్వే నిర్వహించి, ఆ సర్వే ఆధారంగా వీఎన్‌ఆర్ పార్క్ భూమిని శాశ్వతంగా కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరం నుంచి గ్రామపంచాయతీ పరిధిలో పార్క్ అభివృద్ధి కోసం నిధులు కేటాయించడమే కాకుండా, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన అనంతరం కోట్ల రూపాయలు వెచ్చించి మొక్కలు నాటి, పార్కును అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అయితే గత టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రి స్థాయి వ్యక్తి, అప్పటి అధికారుల తప్పుడు నివేదిక ఆధారంగా ఈ పార్క్ భూమి ప్రభుత్వ యూఎల్‌సీ భూమి కాదని, ప్రైవేట్ భూమి అని పేర్కొంటూ 2023 సెప్టెంబర్‌లో ప్రైవేట్ కన్స్ట్రక్షన్ సంస్థలు కబ్జా చేసి ఫెన్సింగ్ వేశారని ఆరోపించారు. ఈ విషయమై పూర్తి ఆధారాలతో కలెక్టర్‌కు, హైడ్రా అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేయగా, ఈ నెలలో హైడ్రా అధికారులు వీఎన్‌ఆర్ పార్క్‌ను కబ్జా నుంచి విడిపించి, ఫెన్సింగ్ వేసి రక్షించడం హర్షించదగిన పరిణామమని అన్నారు. అయితే వీఎన్‌ఆర్ పార్క్ స్థలం ప్రభుత్వ భూమి అని, అలాగే పీఎన్‌ఆర్ కాలేజ్, స్కూల్ పరిధిలో సీలింగ్ భూమితో పాటు సర్వే నంబర్ 186లో ప్రభుత్వ భూమి కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఈ నెల 27వ తేదీన ఏడి సర్వేకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, పీఎన్‌ఆర్ కాలేజ్ యాజమాన్యం సహకరించలేదని తెలిపారు. అదేవిధంగా బాచుపల్లి పరిధిలోని సర్వే నంబర్లు 78, 80, 82, 83, 90, 95లకు చెందిన ప్రభుత్వ భూములను మైరాన్, క్యాండీర్ సంస్థలు ఆక్రమించుకున్నాయని, వాటిపై కూడా తక్షణమే సర్వే చేసి ప్రభుత్వ భూమిని రక్షించాలని మరో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం : ఎమ్మెల్యే గాంధీ

**కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి దోమల నివారణ యంత్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ**



మియాపూర్,మేజర్ న్యూస్ : సమాజ సేవలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు.ఎంజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మద్రపు గంగాధర్ రావు ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో దోమల నివారణ యంత్రాన్ని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సమాజ సేవలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత 15 సంవత్సరాలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంజీఆర్ ఫౌండేషన్ సేవలను ప్రశంసిస్తూ గంగాధర్ రావు ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గంగాధర్ రావు మాట్లాడుతూ కాలనీల లో దోమల బెడద అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు,వారి సహాయకులకు టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి వారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ సేవలో ఈ వారం కూడా డా.ముజీబ్ హుస్సేనీ స్వయంగా పాల్గొని రోగులకు అన్నదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చికిత్సకోసంవచ్చే పేద రోగులకు వారి సహాయకలుకు ఆకలి బాధలు కలుగకూడదనే ఉద్దేశ్యంతో ప్రతి వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ నేతలు ఖాలేద్ అహ్మద్,శంకర్, శివకుమార్, చంద్రశేఖర్, జాయినుద్దీన్, నయీమ్,హరీష్, యూనియన్ కార్యాలయం పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్‌తోపాటు మహ్మద్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## లింగోజిగూడ డివిజన్‌లో పోలీసుల పెట్రోలింగ్

**శాంతి భద్రతలు ప్రధాన లక్ష్యంగా పోలీసుల తనిఖీలు**
**ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య**



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య గారు మరియు సరూర్ నగర్ సీఐ సైదీ రెడ్డి గారి ఆధ్వర్యంలో లింగోజిగూడ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, జనప్రియ అపార్ట్‌మెంట్స్, జానకి ఎన్‌క్లేవ్, సరూర్నగర్ పోస్ట్ ఆఫీస్ పరిసరాలు, కామేశ్వర్ కాలనీల్లో పోలీస్ అధికారులు గల్లీ గల్లీ తిరుగుతూ పట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా, శాంతి భద్రతలను కాపాడడంలో భాగంగా అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతూ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే ఈ పట్రోలింగ్ ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పోలీస్ శాఖ చర్యలపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి పట్రోలింగ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కోరారు. పోలీసులు ప్రజలు కూడా సహకరించి, ఏవైనా అనుమానాస్పద విషయాలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# నిద్రమత్తులో టౌన్ ప్లానింగ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : టౌన్ ప్లానింగ్ అధికారుల నిద్రమత్తును చూసి దేరాల మటున అక్రమ కట్టడం యదేచ్ఛగా సాగుతుంది. ఖైరతాబాద్ జోను కు చెందిన హిమాయత్ నగర్ డివిజన్ లో ఓ భవన యజమాని మూడో అంతస్తును దేరాల మాటున అక్రమంగా నిర్మిస్తున్నాడు. నోటీసులు ఇచ్చిన, మీడియా లో వచ్చిన ఈ భవన యజమాని యదేచ్ఛగా నిర్మాణాన్ని సాగిస్తు న్నాడు. జి ప్లస్ టు కు మా త్రమే పర్మిషన్ తీసుకొని మూడో అంతస్తును పరదాల మాటున కడుతున్నాడు. ఈ విషయం క్రింది స్థాయిలో ఉన్న చైన్ మాన్, సెక్షన్ ఆఫీసర్లకు తెలిసిన నిమ్మకు నీరు ఎత్తినట్లుగా ప్రవర్తిస్తున్నారు. దీనితోపాటు పలు షెడ్లు కూడా అక్రమంగా కడుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు. ఇటీవల జోన్ల మార్పు జరిగి, అధికారుల బదిలీల సమయంలో పర్యవేక్షణ లోపించి ఈ నిర్మాణాలు ఊపందుకున్నాయి. వీటిపై సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ, డిప్యూటీ కమిషనర్లు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. చైన్ మెన్లు అక్రమ కట్టడాలకు వత్తాసు పలుకుతూ చేతివాటం చూపుతున్నట్టుగా తెలుస్తుంది. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ ఏసిపి కళ్ళు తెరిచి అక్రమ కట్టడాలపై చర్య తీసుకోవాలని పలువులు విజ్ఞప్తి చేశారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ఐఐటీ బాంబేలో ప్రాజెక్ట్ ఎవర్‌గ్రీన్ పూర్తి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఐ ఐ టీ బాంబేలో అలుమ్నీల ఆధ్వర్యంలో చేపట్టిన 'ప్రాజెక్ట్ ఎవర్‌గ్రీన్' పూర్తయ్యి పూర్తిస్థాయిలో కార్యాచరణలోకి వచ్చింది. 200 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్ భారతదేశంలోనే అతిపెద్ద అలుమ్నీ నేతృత్వంలోని విద్యార్థుల వసతి గృహాల ప్రాజెక్ట్‌గా గుర్తింపు పొందింది. మొత్తం 3,70,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ సముదాయంలో 848 గదులు, 1,127 పడకలు ఉన్నాయి. ఇది ఐ ఐ టీ బాంబే చరిత్రలోనే అతిపెద్ద విద్యార్థుల హాస్టల్ ప్రాజెక్ట్‌గా నిలిచింది. ఈ భవనాలకు ఐ జి బి సి గ్రీన్ హోమ్స్ రేటింగ్ సిస్టమ్ కింద గోల్డ్ సర్టిఫికేషన్ లభించగా, ఐ ఐ టీ బాంబే క్యాంపస్‌లో ఈ గుర్తింపు పొందిన తొలి భవనాలుగా ఇవి నిలిచాయి. ఈ ప్రాజెక్ట్ ప్రారంభం మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ సుభాసిస్ చౌధురితో జరిగిన చర్చల ద్వారా జరిగినట్లు ఐఐటీ బాంబే అధికారులు తెలిపారు. అలుమ్నీ నేతలు నారాయణ్ సుందరేశన్ (నిర్మాణ బాధ్యతలు) మరియు కిరాట్ పటేల్ (నిధుల సమీకరణ) ఈ ప్రాజెక్ట్‌ను ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమానికి 1962 బ్యాచ్ నుంచి 2024 బ్యాచ్ వరకు చెందిన 2,700కిపైగా అలుమ్నీలు విరాళాలు అందించగా, దాదాపు 100 మంది అలుమ్నీ వాలంటీర్లు తమ సేవలను అందించారు. విరాళాల పరిమాణం 10 కోట్ల నుంచి 1,000 వరకు ఉంది. ఒక ప్రస్తుత విద్యార్థి ఇచ్చిన 100 విరాళం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ సందర్భంగా ఐ ఐ టీ బాంబే డైరెక్టర్ ప్రొఫెసర్ షిరీష్ కెదారే మాట్లాడుతూ, అలుమ్నీలు సంస్థల సమన్వయంతో ఇలాంటి ప్రాజెక్టులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. విద్యార్థుల వసతి సదుపాయాలను మెరుగుపరచడమే కాకుండా, ఉన్నత విద్యా రంగంలో ప్రజా--ప్రైవేట్ భాగస్వామ్యానికి ఇది ఒక ఆదర్శంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు 25కిపైగా కార్పొరేట్ సంస్థలు మద్దతు అందించాయి.

# ఫణిభార్గవ యాదిలో. .!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : లోకాన్ని వదిలి వెళ్ళినా కొందరు సమాజం కోసం వారి పరిధిలో కృషి చేసిన వారిని ప్రజలు గుర్తు ఉంచుకుంటారు అని అట్టి వారు మరణించినా జీవించి ఉండే జీవన్మృత్యులనీ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ అన్నారు ఫణి భార్గవ్ ఇరువై వొక్క ఏళ్ల వయసులో మరణించినా  ఆయన సహా విద్యార్థులతో కలిసి చేసిన పలు సామాజిక సామాజిక కార్యక్రమాలతో అందరి ప్రేమ చూరగొన్నాడు అని చెప్పారు శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై కళా నిలయం శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో యువ విద్యార్థి నాయకుడు ఫణి భార్గవ్ యాది లో పేరిట జయంతి సభ జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రమణ  ప్రతిభా పురస్కారాలు దీప్తి వాజపేయి (టి వి 9) ప్రవీణ్ కలవల(ఏ బి ఎన్ ఆంధ్ర జ్యోతి) లకు నగదు పురస్కారం డిగ్రీ విద్యార్థులు రక్షిత, రాజేశ్వరి కి సామాజిక కార్యకర్త సాయి బాబా కీ బహుకరించారు భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి తో కలసి డాక్టర్ రమణ  సి పి యం నాయకుడు శత వసంతాల అన్నే అచ్యుత రామయ్య కు జీవిత సాఫల్య పురస్కారం తో సత్కరించి మాట్లాడారు ఎదిగి వచ్చిన కుమారుడు ఫణి నీ పోగొట్టుకున్న ఆ విషాదం మరచి తాను జర్నలిస్ట్ గా ఉండి రమణ ప్రతిభ కు విద్యార్థులకు అందిస్తున్న సత్కారం సత్కార్యం వెల కట్టలేనిది అని ప్రశంసించారు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి మాట్లాడుతూ కొడుకు గుర్తుగా తండ్రి ప్రతి ఏటా అతను జన్మ దినం నాడు చేస్తున్న కార్యక్రమం బహు అరుదు అన్నారు  అధ్యక్షత వహించిన జవహర్ బాల భవన్ పూర్వ సంచాలకుడు డాక్టర్ రాము మాట్లాడుతూ గత పది సంవత్సరాలు గా ఫణి భార్గవ్  యాదిలో పేరిట జరుగుతన్న కార్యక్రమం లో ప్రతిభ వంతులు లకు చదువుకునే విద్యార్థులు కి అనాథ ఆశ్రయం కి సహకారం అందిస్తూ కొడుకు ను సజీవం గా నిలిపారు అని అభినందిచారు నేటి నిజం ప్రతిక సంపాదకుడు బైస దేవదాసు ఫణి భార్గవ్ తండ్రి రమణ జీవిత జీవిత విశేషాలు తెలిపారు ప్రారంభ ప్రసంగం లో గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ ఫణి భార్గవ్ అరుదైన యువకుడు ఆదర్శవంత జీవితం గడిపి అకాల మరణం చెందటం బాధా కారం అని ఆవేదన వ్యక్తం చేశారు కళా నిలయం కార్యదర్శి సురేందర్ స్వాగతం పలికిన సభలో తొలుత నాట్య గురువు లు ప్రవల్లిక సుష్మా శిష్య బృందం కూచిపూడి నృత్యాలు శ్యామ్ గానం ఆకట్టుకున్నాయి

# మీ స్కూల్ సినీ స్టార్టప్ ఇంక్యుబేటర్ ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో బలమైన స్టార్టప్ వ్యవస్థ నిర్మాణ లక్ష్యంతో జనవరి నెలను జాతీయ స్టార్టప్ మాసంగా జరుపుకుంటున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం సృజనాత్మకత, ఆవిష్కరణల కేంద్రంగా ఎదుగుతున్న వేళ, హైదరాబాద్‌లోని టీ హబ్ వేదికగా మీ స్కూల్ సినీ స్టార్టప్ ఇంక్యుబేటర్‌ను అధికారికంగా ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం మీడియా, వినోద రంగాల్లో కొత్త ఆలోచనలకు ఊతమిచ్చే కీలక అడుగుగా నిలిచింది. ప్రతిభ పులిజాల, సునీల్ పులిజాల స్థాపించిన మీ స్కూల్ గత మూడు సంవత్సరాలుగా సినీ రంగానికి చెందిన యువ సృజనకర్తలు, ఉమకారులను తీర్చిదిద్దుతోంది. ఈ కాలంలో అభివృద్ధి చెందిన సినీప్రెన్యూర్ కార్యక్రమం ఇప్పుడు అధికారిక ఇంక్యుబేటర్ రూపం దాల్చింది. నైపుణ్యాభివృద్ధి, మార్గదర్శకత్వం, పరిశ్రమ అనుసంధానం, వ్యాపార అవగాహనను సమగ్రంగా అందించడం ద్వారా సృజనాత్మకతను వ్యాపారంగా మార్చే దిశగా ఈ ఇంక్యుబేటర్ పనిచేయనుంది. ఈ ఇంక్యుబేటర్‌ను తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి మేరాజ్ ఫహీమ్, సహిల్ రాజ్ సుమన్ అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీ స్కూల్ నుంచి గత మూడు సంవత్సరాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం కాన్వొకేషన్ నిర్వహించి, ఆశయాల నుంచి కార్యాచరణ దశకు చేరిన యువ ఉమకారులను సత్కరించారు. ఇది సృజనాత్మక ప్రధాన స్టార్టప్ వ్యవస్థలో కీలక భాగమవుతోందనే సంకేతంగా నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మరో ప్రధాన ఆకర్షణగా 'షీ నారేట్స్' అనే ప్రత్యేక జాతీయ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డ్రోన్ చిత్రీకరణను కథన సాధనంగా వినియోగిస్తూ, దేశవ్యాప్తంగా ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన వర్గాలకు చెందిన పది వేల మంది బాలికలు, మహిళలను సాధికారత దిశగా తీసుకెళ్లడమే దీని లక్ష్యం. కథనాన్ని ఒక స్వరం మాత్రమే కాకుండా ఒక అవకాశంగా మార్చే ఈ కార్యక్రమం, రైజింగ్ తెలంగాణ దృష్టికి అనుగుణంగా రాష్ట్రాన్ని గ్లోబల్ సృజనాత్మక కేంద్రంగా నిలపాలనే సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది.

# నైపుణ్యాభివృద్ధికి దిశానిర్దేశం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేఎల్‌హెచ్ అజీజ్ నగర్ క్యాంపస్‌లో జనవరి నెలలో అధ్యాపకుల సామర్థ్యవృద్ధి, విద్యార్థుల ఆవిష్కరణలకు ప్రోత్సాహం, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా పలు అకడమిక్ మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, ప్రాయోగిక అవగాహనను పెంపొందించడం దిశగా ఈ కార్యక్రమాలు సాగాయి. ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జనవరి 27 నుంచి 31 వరకు ఐదు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. కృత్రిమ మేధస్సు ఆధారిత స్వయంచాలక దిశానిర్దేశ వ్యవస్థలపై నిపుణుల ప్రసంగాలు, ప్రాయోగిక శిక్షణ తరగతులు ఈ కార్యక్రమంలో భాగంగా సాగుతున్నాయి. విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై లోతైన అవగాహన కల్పించడం దీని ప్రధాన లక్ష్యంగా ఉంది. ఇంతకుముందు జనవరి 24న ఇదే విభాగం జాతీయ స్థాయి శాస్త్రీయ సమ్మేళనాన్ని నిర్వహించింది. ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ పరిపాలనా అధికారి ఆవిష్కరణలు, నైతిక నాయకత్వం, ప్రజా బాధ్యతలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన ముప్పై సాంకేతిక, వినోదాత్మక స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదేవిధంగా, కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జనవరి 20 నుంచి 24 వరకు అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఆధునిక ప్రోగ్రామింగ్ విధానాలు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి ప్రక్రియలు, డిజిటల్ సాధనాల వినియోగంపై శిక్షణ అందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సిబ్బందికి ధృవపత్రాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాలు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రామకృష్ణ నాయకత్వంలో అధ్యాపకులు, నిర్వాహకులు, సిబ్బంది సమిష్టి కృషితో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. తరగతి గది బోధనను వాస్తవ ప్రపంచ సాంకేతిక అభివృద్ధితో అనుసంధానిస్తూ, విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేసే దిశగా కేఎల్‌హెచ్ అజీజ్ నగర్ క్యాంపస్ తన విద్యా దృష్టిని కార్యరూపంలోకి తీసుకొస్తోంది.

# హెరిటేజ్ ఫుడ్స్ స్థిర వృద్ధి

Heritage™
HEALTH AND HAPPINESS

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశీయ డైరీ రంగంలో ప్రముఖ సంస్థ హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ 2025 డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. పాలు కొరత, ముడి సరుకుల ధరల పెరుగుదల వంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ సంస్థ ఆదాయంలో ఎనిమిది శాతం వృద్ధిని సాధించింది. వరుసగా మూడో త్రైమాసికంలో పదకొండు వేల కోట్ల రూపాయలకుపైగా ఆదాయాన్ని నమోదు చేయడం విశేషంగా నిలిచింది. విలువ ఆధారిత డైరీ ఉత్పత్తుల విభాగం ఈ త్రైమాసికంలో సంస్థ వృద్ధికి ప్రధాన ఆధారంగా నిలిచింది. సాధారణ పాల వ్యాపారాన్ని మినహాయించి వినియోగదారుల డైరీ వ్యాపారం గణనీయంగా పెరిగింది. పెరుగు, పనీర్, నెయ్యి, వెన్న, ఐస్‌క్రీమ్‌లు, పానీయాల విభాగాల్లో అమ్మకాలు మెరుగ్గా సాగాయి. ముఖ్యంగా పెరుగు అమ్మకాలు తొలిసారిగా రోజుకు నాలుగు వందల టన్నుల మైలురాయిని దాటాయి. వాతావరణ మార్పులు, పాలు సరఫరాలో కొరత కారణంగా ముడి పాలు సేకరణలో స్వల్ప తగ్గుదల కనిపించినప్పటికీ, వరుస త్రైమాసికంతో పోలిస్తే స్థిరత్వం ఏర్పడినట్లు సంస్థ తెలిపింది. ముడి పాలు ధరలు పెరగడం వల్ల లాభ మార్జిన్లపై ఒత్తిడి ఏర్పడినా, ధరల సర్దుబాటు, ఉత్పత్తుల మిశ్రమంలో మార్పులతో సంస్థ ఆ ప్రభావాన్ని కొంతవరకు తట్టుకుంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రం, రుచికర పాలు తయారీ యూనిట్‌లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ వెల్లడించింది. విలువ ఆధారిత ఉత్పత్తులపై మరింత దృష్టి సారిస్తూ, మార్కెట్ విస్తరణ, బ్రాండ్ బలపరిచే కార్యక్రమాల ద్వారా స్థిరమైన వృద్ధిని కొనసాగిస్తామని సంస్థ యాజమాన్యం విశ్వాసం వ్యక్తం చేసింది.

# గాలి నాణ్యత సూచీ-గాలి నాణ్యత నిర్వహణపై సదస్సును ప్రారంభించిన రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

**గాలి నాణ్యత పర్యవేక్షణకు రాష్ట్రంలో 40 కొత్త స్టేషన్లు ఏర్పాటు..... కాలుష్య ఫిర్యాదులపై వేగంగా స్పందించేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు...**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని,ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో శాస్త్రీయ విధానాన్ని అనుసరిస్తుందని,హైదరాబాద్ నగరంతోపాటు రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు సి.ఎం. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినేట్ ముందుకు వెళ్ళుతుందని రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నగరంలోని మర్రి చెన్నారెడ్డి మావన వనరుల అభివృద్ధి విభాగంలో "గాలి నాణ్యత సూచీ -గాలి నాణ్యత నిర్వహణ"అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సదస్సు స్పష్టమైన ,ఉన్నత లక్ష్యం ఆరోగ్యవంతమైన తెలంగాణకోసం స్వచ్ఛమైన గాలి అన్నారు. నేడు తెలంగాణ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటి,హైదరాబాద్ ఐ.టి.,లైఫ్ సైన్సెస్,తయారి,ఆవిష్కరణల కేంద్రంగా ఏదిగిందని, ఈ అభివృద్ధి మనకు ఎంతో గర్వకారణం అని ఆయన తెలిపారు. అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణను ఏదురెదురుగా నిలబెట్టలేమని, అవి చేతులుకల్పి ముందుకు నడవాలి అని ఆయన చెప్పారు. సుస్థిర అభివృద్ధి ద్వారా మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని సాధించాలనే ధృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జలాశయాల పునరుద్దరణ,సహజ వనరుల సంరక్షణ, గాలి నాణ్యత మెరుగుదలపైకూడా తమ ప్రభుత్వం పెద్ద ఏత్తున పెట్టుబడులు పెడుతుంద ని, ఏందుకంటే శుభ్రమైన గాలి లేకుండా జరిగే అభివృద్ధి నిజమైన ప్రగతికాదని, అది కేవలం ఆలస్యమైన నష్టంమాత్రమే అని ఆయన పేర్కొన్నారు. గాలి నాణ్యత ఒక పర్యావరణ సూచీ మాత్రమే కాదు,అది ప్రజారోగ్య సూచీ,అది ఉత్పాదకత సూచీ ,అది ఆర్థిక సూచీకూడా అన్నారు. నేడు గాలి కాలుష్యంవల్ల అధిక రక్తపోటు తర్వాత ప్రపంచంలో మరణాలకు రెండో ప్రధాన కారణంగా మారిందని, ప్రతి ఏడాది 80లక్షలకుపైగా అకాల మరణాలకు




ఇది కారణమవుతుందని,దీని ప్రభావం అధికంగా పిల్లలను,,వృద్దులను,పనిచేసే జనాభాను తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. ప్రపంచ బ్యాంక్ అధ్యయనం ప్రకారం గాలి కాలుష్యంవల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏటా నాలుగు ట్రిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లుతుందని,అందుకే శుభ్రమైన గాల గురించి మాట్లాడినప్పుడు మనం మనుషుల జీవితాల గురించి,ఆర్థిక బలంపై,సామాజీక శ్రేయస్సు గురించి మాట్లాడుతున్నామన్నారు. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్ల ఒకటిగా ఇప్పటికే గుర్తింపు పొందిందని, ఇది మనందరికి గర్వ కారణమన్నారు.

# సర్వే నెంబర్ 151 ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణ అనుమతులు వెంటనే రద్దు చేయాలి

**జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి**

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్ పేట్, సర్వే నెంబర్ 150 లో బై నెంబర్ తో అనుమతి తీసుకొని సర్వే నెంబర్ 151 ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణ అనుమతులు వెంటనే రద్దు చేయాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈరోజు జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లి, డిప్యూటీ కమిషనర్ సర్కిల్ 48, మియాపూర్, సర్కిల్ 48 ఏసీపీ లకు ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా అక్రమ మార్గాన కబ్జా చేస్తున్న హఫీజ్ పేట్, సర్వేనెంబర్ 151 రేగులకుంట ప్రభుత్వ భూమిని కాపాడి, అక్రమ నిర్మాణాలు తొలగించాలని తహసీల్దార్, శేరిలింగంపల్లి గారి కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఆర్ డి ఓ మాట్లాడుతూ వెంటనే యుద్ధప్రాతిపదికన న్యాయస్థానంలో కౌంటర్ అఫిడవిట్ ఫైల్ చేసి, విలువైన



Fight against corruption • Human rights protection • Environmental Justice
జనం కోసం (JANAM KOSAM)
(Regd. No. 1114/2010)
# 2-45/1/101, V.R. Residency, Gauthaminagar, Chandanagar, Hyderabad-500 050.

President
Kasireddy Bhaskara Reddy
Cell: 9618 44 22 44
9493642244

Vice Presidents
R. Ramchandra Reddy
Hari Priya
Pagadala Venugopal

General Secretary
Nagam Rajasekhar

Joint Secretaries
Nandanam Vishnudutt
Balu Shakunthala
Karanam Rajesh

Treasurer
G. Trinath

Executive Members
M. Krishnaveni
Y. Srivani
Raj Jaiswal

Date : 28/01/2026

To
The District Collector,
Ranga Reddy District.

To
The Commissioner,
Hyderabad Disaster Management & Asset Protection Agency (HYDRAA), Buddha Bhavan, Hyderabad.

To
The Commissioner,
Greater Hyderabad Municipal Corporation (GHMC), Tank Bund, Hyderabad.

SUBJECT:
Urgent Legal Request for Immediate Stoppage and Demolition of Illegal Construction on Government Lake Land — Regulakunta, Survey No. 151, Hafeezpet Village, Serilingampally Mandal

Respected Sir,

I, the undersigned, Kasireddy Bhaskara Reddy, President of JANAM KOSAM, hereby submit this formal and legal complaint seeking immediate intervention and enforcement action against the ongoing illegal construction on protected government lake land (Regulakunta) situated in Survey No. 151, Hafeezpet Village, Serilingampally Mandal.

This complaint is submitted with reference to the following official and legally valid records:

- RDO Rajendranagar Digital Survey Report dated 10-09-2020, File No. D/1682/2020
- JANAM KOSAM complaint dated 12-08-2020
- My repeated complaints dated 12-12-2023, 24-09-2025, 15-10-2025, and 24-12-2025 (copies enclosed)

Received on 29/01/26
Inward Section Clerk
Miyapur, Circle-48
SLP Zone, GHMC

29 JAN 2026
28 JAN 2026
COMMISSIONER HYDRAA
384 28/01/26

హఫీజ్ పేట్, సర్వేనెంబర్ 151 రేగులకుంట ప్రభుత్వ భూమిని కాపాడే అన్ని చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి తహసీల్దార్ ను ఆదేశించామని రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి గారు జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫోన్ ద్వారా తెలియజేశారు. ఆర్డీవో స్పందించిన తీరు జనం కోసం హర్షం వ్యక్తం చేసింది. అక్రమ నిర్మాణం, ప్రభుత్వ భూమి కబ్జా లో గతంలో మియాపూర్ లో పనిచేసిన ఒక సీఐ హస్తం ఉందని సైబరాబాద్ కమిషనర్ వెంటనే సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక తెప్పించుకుని, చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మేడారం జాతరకు అధికారికంగా సెలవు దినం ప్రకటించాలి

**రాష్ట్ర ప్రభుత్వానికి విశ్వహిందూ పరిషత్ డిమాండ్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క--సారక్క అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం జాతర అధికారికంగా సెలవు ప్రకటించకపోవడం విడ్డూరమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్లకోసారి కనీవినీ ఎరుగని రీతిలో గిరిజన వేడుక జరగడం తెలంగాణకే తలమానికమని పేర్కొన్నారు. అయితే జాతరకు రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపుని ఇవ్వకపోవడం శోచనీయమని ఆయన బుధవారం ఓ పత్రిక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడంబరాలు చేస్తుంది తప్ప గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం లేదన్నారు. మేడారం జాతరలో క్యాబినెట్ మీటింగ్ నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఈనెల 30, 31 వ తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా అధికారిక సెలవు దినం ఎందుకు ప్రకటించలేదని బాలస్వామి ప్రశ్నించారు. తూతూ మంత్రంగా జాతర జరిగే ప్రాంతాలలో



ఆప్షన్ హాలిడే ఇవ్వడం.. తర్వాత వచ్చే నెలలో రెండో శనివారం రద్దు చేస్తూ.. దానిని పని దినంగా నిర్వహించడం అనేది దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. పిల్లలు, పెద్దలు, ముసలి ముతక ఇంటిల్లిపాది సమ్మక్క సారక్క తల్లులను కొలిచేందుకు తరలి వెళ్తున్నారని.. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మక్క సారక్క అధికారిక సెలవులు ప్రకటించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తున్నట్లు బాలస్వామి పేర్కొన్నారు. కేవలం ఊకదంపుడు ఉపన్యాసాలు పత్రికా ప్రకటనలకు పరిమితం కాకుండా అధికారికంగా సమ్మక్క సారక్క వేడుకలకు సెలవు దినం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కనీసం రెండు రోజులపాటు సమ్మక్క సారక్క తల్లులు గద్దెలపై ఆసీనులు అయినటువంటి రోజు తప్పకుండా రాష్ట్ర వ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సమ్మక్క సారక్క మేడారం జాతరను కుంభమేళతో పోలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వము.. రాష్ట్రవ్యాప్తంగా సెలవు దినం ప్రకటించి ఆ వేడుకల ప్రాధాన్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలని బాలస్వామి సూచించారు. వెంటనే సెలవు దినం ప్రకటించి గిరిజనుల ఆత్మ గౌరవాన్ని రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

# రమణీయంగా రామ్ లల్లా రమణీయ నృత్య నీరాజనం






రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : తెలుగు సంప్రదాయ కళలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కూచిపూడి నృత్య గురువు యక్షగాన కంఠీరవ డా. పసుమర్తి శేషుబాబు అన్నారు. పంచమవేద నాట్య నిలయం ఆధ్వర్యంలో రామ్ లల్లా 108 రమణీయ నృత్యనీరాజ




నం పేరిట 108 కూచిపూడి నృత్య ప్రదర్శనలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేషుబాబు పాల్గొని ప్రభుత్వ సంగీత కళాశాల రిటైర్డ్ సంగీత అధ్యాపకులు తాడేపల్లి సుబ్బలక్ష్మి యువకళావాహిని అధ్యక్షుడు. లంక లక్ష్మీనారాయణతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులు 108 ప్రదర్శన ప్రదర్శించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ , జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ , జై బుక్ ఆఫ్ రికార్డ్ , డైమండ్ వరల్డ్ రికార్డ్స్, గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్ సొంతం చేసుకున్నారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సాధన సాహితీ స్రవంతి వ్యవస్థాపక అధ్యక్షుడు సాధన నరసింహాచార్య సంస్థ అధ్యక్షురాలు ఆర్. కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ పాత గ్రామంలోని నేతాజీ యువజన సంఘం వద్ద భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ కుంగిపోవడంతో రోడ్డు దెబ్బతిన్నట్లు సమాచారం అందడంతో గురువారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత జలమండలి అధికారులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతమున్న భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ వ్యవస్థను పునరుద్ధరించాలని, ఐదు సంవత్సరాలుగా అనేకమార్లు సంబంధిత అధికారులకు సూచించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్లకు చాలా సంవత్సరాలు గడిచిపోవడంతో హయత్ నగర్ డివిజన్ పరిధిలో తరచూ డ్రైనేజ్ ట్రంక్ లైన్ కుంగిపోవడం, రోడ్లు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం పాత ట్రంక్ లైన్లను తొలగించి, కొత్త భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకు అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు సిజీఎం నరేంద్ర కుమార్, డీజీఎం రాజగోపాల్, మేనేజర్ రాజు, సూపర్ వైజర్ బాలు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ వ్యాయమశాల అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

## ఇది వ్యాయమశాల స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నమే



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఓల్డ్ మల్కాజి గిరిలోని అతి పురాతనమైన హనుమాన్ వ్యాయమశాల స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ వ్యాయమశాల అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడుతున్నారని వ్యాయమశాల సభ్యు లు ఆరోపించారు. హనుమాన్ వ్యాయమ శాల సభ్యులు గురువారం మల్కాజిగిరి జోనల్ కమీషనర్ సంచిత్ అగర్వార్ ను కలిసి ఇదే విషయమై ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మల్కాజి గిరి కి చెందిన ఎందరో క్రీడాకారులు ఇదే వ్యాయామశాలలో వ్యాయామం చేసి అవా ర్డులు అందుకున్న చరిత్ర ఉందన్నారు. అలాంటి వ్యాయమశాలని అభివృద్ధి చేస్తుంటే, కొంతమంది నాయకులు అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడే ప్రయత్నం చేస్తు న్నారని, ఈ స్థలం కబ్జా యత్నాలను ముందు గానే గుర్తించి అధికారులు అడ్డుకోవాలని కోరారు. ఈ వ్యాయమశాల అభివృద్ధి చెందితే ఎందరో యువకులు ఇందులో కస రత్తు చేసి శారీరక దృఢత్వం చెందుతారని , తద్వారా క్రీడారంగంలో మల్కాజిగిరి పేరు చిరస్థాయి లో నిలిచిపోతుందని వారు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో హనుమాన్ వ్యాయామశాల ప్రెసిడెంట్ జ్ఞానే శ్వర్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, బీజేపీ నాయకులు సునీ ల్ యాదవ్ , జై కృష్ణ, రాంచేందర్, బాలకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కుల పరిరక్షణ కృషి చేస్తా

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సికింద్రాబాద్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు తేజ గౌడ్



రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ 29 : సంఘటిత అసంఘటిత కార్మికుల హక్కుల పరిరక్షణ కృషి చేస్తాం అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సికింద్రాబాద్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు తేజ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా లేబర్ సెల్ అధ్య క్షునిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవ ంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహే ష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు దీపక్ జాన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసంఘటిత సంఘ టిత కార్మికుల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని లేబర్ అడ్డాలలో కార్మికుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. కనీస వేతనాలు ఉపాధి హామీ భద్రత కు కాంగ్రెస్ పార్టీ తరఫున ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు.

# త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ వీరేంద్ర చౌదరికి పురస్కారం




కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరికి ప్రతిష్ఠాత్మక రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అ వా ర్డ్ - - 2 0 2 6 లభించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ధృవీకరణతో ఈయూ మీడియా ఆధ్వర్యంలో బెంగళూరులో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాంక్లేవ్లో ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. విద్యాబోధనలో వినూత్న పద్ధతులను అనుసరిస్తూ, విద్యార్థుల సమగ్ర వికాసం (హోలిస్టిక్ లెర్నింగ్) కోసం త్రివేణి విద్యా సంస్థలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ గౌరవం దక్కింది. త్రివేణి టాలెంట్ స్కూల్స్ ద్వారా ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సుల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ యువతను కేవలం చదువులోనే కాదు, క్రమశిక్షణ, నైపుణ్యాలు కలిగిన బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే త్రివేణి విద్యా సంస్థల లక్ష్యం అని అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించడంపై త్రివేణి పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరికి అభినందనలు తెలిపారు.

# రైన్‌బజార్ పోలీస్ స్టేషన్ రౌడీషీటర్ మీద పి.డి. యాక్ట్ నమోదు చేసిన రైన్‌బజార్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రైన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్‌గా నమోదు ఉన్న మీర్ అక్బర్ అలీపై,హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఉత్తర్వుల మేరకు,వరు నేరాలకు పాల్పడుతున్న రౌడీషీటర్ మీర్ అక్బర్ అలీ(32)పై పి.డి. యాక్ట్‌ను నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ సిహెచ్. నేతాజీ జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. యాకుత్‌పురా గంగానగర్ నాలా ప్రాంతానికి చెందిన మీర్ అక్బర్ అలీ వృత్తిరీత్యా డిసిఎం డ్రైవర్‌గానున్న ఇతను గతంలో హత్య,హత్యాయత్నం,దోపిడి, మాదక ద్రవ్యాల విక్రయం,ఆర్మ్స్ యాక్ట్ వంటి సుమారు 25 క్రి మినల్ కేసులు నమోదు అయినట్లు,గతంలో ఇతనిపై రెండు సార్లు పి.డి. యాక్ట్ ప్రయోగించినప్పటికి,ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో మూడవ సారి ఈ కఠిన చట్టాన్ని అమలు చేసినట్లు ఆయన చెప్పారు.

# పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి - కార్పొరేటర్ కళ్లెం

హయత్ నగర్,మేజర్ న్యూస్ :హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో కొనసాగుతున్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, స్మశాన వాటిక అభివృద్ధి పనులు నాణ్యత ప్రమా ణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులు నిర్ణీత గడువులో పూర్తి కావాలని తెలిపారు. అదేవిధంగా స్మశాన వాటికలో త్రాగునీటి సౌకర్యం, రహదారి, లైటింగ్ వంటి మౌలిక వసతు లు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ పేర్కొన్నారు.



# బాడీ బిల్డింగ్‌కోసం స్టెరాయిడ్ ఇంజక్షన్లను అక్రమంగా విక్రయిస్తున్న జిమ్ ట్రైనర్ అరెస్టు-రూ.1,20,000ల విలువైన సొత్తు స్వాధీనం




సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః యువత ప్రాణాలతో చెలగాటమాడుతూ,ఏలాంటి వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా అక్రమంగా స్టెరాయిడ్ ఇంజక్షన్లను విక్రయిస్తున్న ఓ వ్యక్తిని నగర టాస్క్‌ఫోర్స్ వెస్ట్‌జోన్ పోలీసు బృందం అరెస్టు చేసి, అతనివద్దనుంచి సుమారు లక్ష 20వేల విలువైన ఇంజక్షన్లు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డి.సి.పి. ఎం.డి. ఇక్బాల్ సిద్దిఖీ తెలిపారు. టప్పాచబుత్రలో ని నట్‌రాజ్ నగర్ బిలాల్ మసీదు ప్రాంతానికి చెందిన రషీద్ మత్లుబ్ ఖాన్ (40) జిమ్ ట్రైనర్‌గా పనిచేస్తుంటాడు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంలో గుజరాత్‌లోని సూరత్‌నుంచి ఇండియా మార్ట్ ద్వారా తన భార్య ఫర్జానాబేగం పేరుతో కొరియర్‌ద్వారా స్టెరాయిడ్ ఇంజక్షన్లను తెప్పించుకుని,యువతకు కండరాలు త్వరగా పెరిగేందుకు యువకులకు ఏలాంటి లైసెన్స్ లేకండా డాక్టర్ సలహా లేకుండా ప్రమాదకరమైన స్టెయిరాడ్లను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసు విచారణలో ఒప్పుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ జోన్ ఇన్‌స్పెక్టర్ యదేందర్,ఎస్.ఐ.లు ఎం.డి. జాహెద్,సిబ్బంది పాల్గొన్నారు.

# వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్,మేజర్ న్యూస్ :హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ పరిధిలోని ఆటో సాయి నగర్‌లో జరుగుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, వరద నీటి కాలువ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ చేపట్టాలని, వర్షాకాలంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్‌ను సరిచూసుకుంటూ నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు.అదేవిధంగా, పనులు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, భవిష్యత్తులో వరద నీరు రోడ్లపైకి రావకుండా శాస్త్రీయంగా కాలువ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి అభివృద్ధి పని జరగాలని, కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తన ప్రాధాన్యత అని కార్పొరేటర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ కనకయ్య, ఏఈ మల్లికార్జున్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వేణు గోపాల్,సుదర్శన్, కాలనీ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు పార్వతి, లక్ష్మి, కవిత, చంద్రవతి, పద్మావతి, హయత్ నగర్ బీజేవైఎం అధ్యక్షులు అఖిలేష్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగోరా దంపతులను అభినందించిన ప్రభుత్వ కళాశాల సిబ్బంది

- మెరిట్ విద్యార్థులకు ఆర్థికంగా ఆదుకోవడం హర్షనీయం
- విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడమే తమ లక్ష్యం
- భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయం







కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్రతి ఏడాది ప్రధాన సబ్జెక్టుల్లో మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తున్న ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు, సరోజినీ దేవి దంపతులను కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందన, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కరుణాకర్, హిస్టరీ లెక్చరర్ డాక్టర్ జానారెడ్డి, కామర్స్ లెక్చరర్ డాక్టర్ సుధీర్ లు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల అధ్యాపక బృందం ఉగోరా దంపతులను అభినందించారు. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి తమకు డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా అవకాశం వచ్చిందని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తయారు చేయడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు.

## ఫలక్‌నుమా డివిజన్‌లో రౌడీషీటర్లకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించిన రాజేంద్రనగర్ జోన్ డి.సి.పి. ఎస్. శ్రీనివాస్



సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ః రాజేంద్రనగర్ జోన్ డి.సి.పి. ఎస్. శ్రీనివాస్ గురువారం ఫలక్‌నుమా డివిజన్‌కు చెందిన రౌడీషీటర్లకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో కాలపత్తర్,కామాటీపురా, ఫలక్‌నుమా ,బహదూర్‌పురా పోలీస్ స్టేషన్‌కు చెందిన మొత్తం 69 మంది రౌడీషీటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.సి.పి. ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ రౌడీషీటర్లు అందరు తమ ప్రవర్తనను వారార్చుకోవాలని, సమాజంలో సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా క్రమశిక్షణతో మెలగాలని ఆయన ఆదేశించారు. ఏవరైనా అసాంఘిక కార్యకలాపాలకు,గ్రూపు తగాదాలకు పాల్పడితే ఏమాత్రం ఊరుకునేదిలేదని,వారిమీదన కఠినంగా వ్యవహారించి,క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. మళ్ళీ మళ్ళీ నేరాలకు పాల్పడే వారిపై పి.డి. యాక్ట్‌ను నమోదు చేయడంతోపాటు నగర బహిష్కణ ఉత్తర్వులుకూడా జారీ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫలక్‌నుమా డివిజన్ ఏ.సి.పి.తోపాటు అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

# వ్యవస్థాగత సంస్కరణలు - నైపుణ్య వృద్ధి రైల్వేల అభివృద్ధికి కీలకం

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ







హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్‌లోని న్యూ భోయిగూడలో ఉన్న రైల్ కళారంగ్‌లో 70వ రైల్వే వారోత్సవాలను ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా హాజరై, డివిజన్లు, విభాగాలకు జోనల్ సామర్థ్య షీల్డ్‌లను, అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత విశిష్ట రైల్ సేవా పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆశిష్ మెహ్రోత్రా, డిప్యూటీ జనరల్ మేనేజర్(జి) ఉదయనాథ్ కోట్లా, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు, డివిజనల్ రైల్వేమేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అవార్డు గ్రహీతలను అభినందించి, 2024సంవత్సరంలో వారు అందించిన అత్యుత్తమ సేవలను ప్రశంసించారు. సంస్థ యొక్క నిజమైన బలం ఉద్యోగులే అని పేర్కొంటూ, జోన్ తన సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. జనరల్ మేనేజర్ జవాబుదారీతనం, కార్యాచరణతో కూడిన, రైలు వినియోగదారుల సేవ, నిర్వహణ, ఉత్పత్తి మొదలైన అన్ని రంగాలలో కాలపరిమితితో కూడిన మార్పులతో వ్యవస్థాగత సంస్కరణలను తీసుకురావాలని పిలుపునిచ్చారు. నూతన ఆలోచనలను ప్రోత్సహిస్తూ వాటిని స్వాగతించాలని, మూల్యాంకనం చేసి, అమలు చేయాలని ఆయన అన్నారు. జనరల్ మేనేజర్ ఆధునికయుగ సాంకేతిక పరిజ్ఞానాలతో ముందుకు సాగడానికి నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేయవలసిన అవసరాన్నినొక్కి చెప్పారు. వివిధ డిజిటల్ మాధ్యమాలలో అందుబాటులోనున్న అపారమైన జ్ఞానాన్ని ఉపయోగించుకుని సమర్థవంతమైన శ్రామిక శక్తిని నిర్మించాలని ఆయన అధికారులు, సిబ్బందిని ప్రోత్సహించారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ భారత రైల్వేలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిరంతరం అభివృద్ధి వైపు కృషి చేస్తోందని భద్రతపై ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నాయని పునరుద్ఘాటించారు. దక్షిణ మధ్య రైల్వే అదే వృద్ధి స్ఫూర్తితో ముందుకు సాగుతూ, తన విజయపతాకాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని నేను గట్టిగా నమ్ముతున్నానని ఆయన అన్నారు. జోనల్ స్థాయిలో ఓవర్ ఆల్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఎఫిషియెన్సీ షీల్డ్‌ను హైదరాబాద్ ఒ గుంతకల్లు డివిజన్‌లకు సంయుక్తంగా జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవచే ప్రదానంచేయబడింది. జనరల్ మేనేజర్ 70వ రైల్వే వారోత్సవాల సందర్భంగా అధికారులు, సిబ్బందికి వారి విశిష్ట సేవలకు గుర్తింపుగా 86 వ్యక్తిగత అవార్డులను కూడా ప్రదానం చేశారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ స్వాగతోపన్యాసంలో ఎఫిషియెన్సీ షీల్డ్‌లు పొందిన డివిజన్‌లను, వ్యక్తిగత అవార్డు గ్రహీతలను ఆయన అభినందించారు. అదనపు జనరల్ మేనేజర్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జోన్ సాధించిన ముఖ్యమైన విజయాల గురించి కూడా వివరించారు. రైల్వే సిబ్బంది ప్రదర్శించిన పాటలు- నృత్య ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో అలరించాయి.

# విడతల వారిగా గ్రామాభివృద్ధికి కృషి

## సర్పంచ్ మండల కృష్ణ




కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 29): గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను విడతల వారిగా అభివృద్ధి చేస్తామని సర్పంచ్ మండల కృష్ణ వెల్లడించారు. మండలంలోని కొత్తూర్‌లో ఎంపీ నిధులు 5 లక్షలలో హనుమాన్ దేవాలయం నుండి ప్రగతి యువజన సంఘం వరకు సీసీ రోడ్డును గురువారం సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడతూ... గ్రామ ప్రజల సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని తెలిపారు.కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, ఉపసర్పంచ్ సత్తార్ రవికుమార్‌రెడ్డి,వార్డు సభ్యులు సుజాత,రాధిక,స్వప్న, రమాదేవి,బొక్క శేఖర్‌రెడ్డి,దయానంద్,తరుణ్, నాయకులు శ్రీనివాస్,యాదగిరి,రాజు,వినోద్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## చీకటి వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం



కందుకూరు,మేజర్‌న్యూస్( జనవరి 29): కందుకూరు మండలం పులిమామిడిలో వెలసిన శ్రీశ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు దేవదాయశాఖమంత్రి కొండ సురేఖను ఆహ్వానించారు. గురువారం మంత్రి నివాసంలో గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్, వార్డు సభ్యులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందించారు. ఫిబ్రవరి 1 నుండి 3 వ తేది వరకు జరిగే జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణోత్సవంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

## -కాంగ్రెస్ పార్టీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 29) ః కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, సోసైటి మాజీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ ఊరెళ్ల వార్డుకు చెందిన బీజేపీకి చెందిన ఉబ్బటి సత్యం, బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాల నర్సింలు మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వివరించి, ఓట్లు రాబట్టాలని సూచించారు. మున్సిపల్ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీవైపే ఉన్నారని, ఊరెళ్ల 1,2 వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ జహంగీర్, సీనియర్ నాయకులు కుంచం కుమార్, నాయకులు గాంధీ, శ్రీనివాస్, అబ్దుల్ గని, వీరేశం, కుమార్, రాజు, అఫ్రోజ్ తదితరులు ఉన్నారు.